# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 546 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :ఆదివారం 13 ఏప్రిల్ 2025

DIGITAL EDITION




## గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగంతో ట్రైన్

ప్రజా గొంతుక డెస్క్ బారతదేశం – యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) మధ్య సరికొత్త రవాణా విప్లవం రాబోతోంది! ముంబై నగరాన్ని దుబాయ్ నగరంతో అనుసంధానిస్తూ, అరేబియా సముద్రం అడుగున 2,000 కిలోమీటర్ల పొడవైన హై-స్పీడ్ నీటి అడుగున రైలు మార్గాన్ని నిర్మించే ఒక సంచలనాత్మక ప్రాజెక్ట్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది.గంటకు 600 నుండి 1,000 కిలోమీటర్ల వేగంతో.ఈ ప్రతిపాదిత నీటి అడుగున రైలు, హైపర్‌లూప్ వ్యవస్థను పోలిన అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుంటుంది. గంటకు 600 నుండి 1,000 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే ఈ రైలు, ఇండియా – యుఎఇ మధ్య కనెక్టివిటీని గణనీయంగా పెంచుతుంది. సాంప్రదాయ విమాన ప్రయాణానికి ఇది ఒక వేగవంతమైన, సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది. ఈ అద్భుతమైన ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చితే, ప్రాంతీయ రవాణా రంగంలో సరికొత్త శకానికి నాంది పలుకుతుంది. అంతేకాకుండా అంతర్జాతీయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఒక నూతన ప్రమాణాన్ని నెలకొల్పుతుంది.ప్రయాణీకుల రవాణాతో పాటు, ఈ ప్రాజెక్ట్ ముడి చమురు, నీటి వంటి వస్తువుల రవాణాను కూడా సులభతరం చేస్తుంది. తద్వారా ఈ రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడతాయి. ఆర్థిక , లాజిస్టికల్ అవసరాలను తీర్చగల సామర్థ్యం ఈ ప్రాజెక్ట్ సొంతం. ఇది ద్వంద్వ ప్రయోజనాలతో కూడిన సమర్థవంతమైన నమూనాగా రూపొందించబడింది.

### తమిళనాడు సర్కారు కీలక నిర్ణయం

ప్రజా గొంతుక డెస్క్ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది.తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిపై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి.అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం.. ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది.

## భూ భారతి పోర్టల్ ప్రారంభానికి ముహూర్తం ఖరారు

ప్రజా గొంతుక డెస్క్ భారతి పోర్టల్‌ను రైతులు, ప్రజలకు తీసుకొస్తోంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. దీనికి సంబంధించిన ముహూర్తం ఖరారయ్యింది.ఏప్రిల్ 14న భూ భారతి పోర్టల్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందబాటులో ఉండేలా భూ భారతి పోర్టల్ ఉంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. భూ భారతిని సోమవారం(14 ఏప్రిల్) ప్రారంభించనున్న నేపథ్యంలో తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. భూ భారతి ప్రారంభోత్సవం అనంతరం తెలంగాణలోని మూడు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసుకొని వాటిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు భూ భారతిపై అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ఆయా సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చే సందేహాలను నివృత్తి చేయాలన్నారు.




## వాట్సాప్ డౌన్..

ప్రజా గొంతుక డెస్క్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ శనివారం సాయంత్రం చాలా మంది యూజర్లకు డౌన్ అయింది, సందేశాలు డెలివరీ కావడం లేదనే ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి.శనివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో 460కి పైగా వాట్సాప్ ఇష్యూ రిపోర్టులు వచ్చాయని డౌన్ డిటెక్టర్ తెలిపింది. వాటిలో 81 శాతం మంది సందేశాలు పంపడంలో సమస్యలు ఎదురవుతున్నాయని ఫిర్యాదు చేశారని తెలిపింది. కొందరు యూజర్లు తమ స్టేటస్ లను అప్ డేట్ చేయలేకపోతున్నామని, స్టోరీలను యాడ్ చేయలేకపోతున్నామని తెలిపారు. మరికొందరు వాట్సాప్ యాప్ లోకి లాగిన్ కాలేకపోతున్నామని పేర్కొన్నారు.మళ్లీ కొద్ది సమయంలోనే ప్రాబ్లం ను పరిష్కరించారు ఒక్కసారిగా వాట్సఅప్ వినియోదారులు ఊపిరి పిలుచుకున్నారు




## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి..

ప్రజా గొంతుక డెస్క్ హన్మకొండ జిల్లాలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి లభించింది. ఎల్కతుర్తిలో నిర్వహించే బహిరంగ సభకు పోలీసులు అనుమతి ఇచ్చారు.నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహించబోతోంది. 1250 ఎకరాల్లో సభను నిర్వహించేందుకు బీఆర్ఎస్ నేతలు ప్లాన్ చేస్తున్నారు. సభకు పోలీసుల అనుమతి రావడంతో హైకోర్టులో వేసిన కేసును బీఆర్ఎస్ విత్ డ్రా చేసుకోనుంది.బీఆర్ఎస్ రజతోత్సవ సభ అనుమతి వివాదానికి తెరపడింది. సభ నిర్వహణకు అనుమతి కోరుతూ బీఆర్ఎస్ బృందం పెట్టిన దరఖాస్తులు స్వీకరించారు పోలీసులు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బహిరంగ సభకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు అనుమతి ఉత్తర్వులు జారీ చేసింది వరంగల్ పోలీస్ కమిషనరేట్. పోలీస్ పర్మిషన్ వచ్చినట్లు అధికారికంగా ప్రకటించారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. సభకు పోలీసుల నుంచి అనుమతి రావడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.



## సన్నబియ్యం పంపిణీకి స్పందన అద్భుతం

ప్రజా గొంతుక డెస్క్ సన్నబియ్యం పంపిణీకి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గతంలో 2.8కోట్ల జనాభాకు దొడ్డు బియ్యం ఇచ్చేందుకు రూ.10వేల కోట్లు ఖర్చు చేశారని, తాము 3.10కోట్ల మందికి సన్నబియ్యం ఇవ్వడానికి రూ.13 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు.సన్నబియ్యం పంపిణీకి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ హయాంలో పండని పంట కాంగ్రెస్ హయాంలో పడిందని, తమది రైతు పక్షపాత ప్రభుత్వమనే దానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.



## యూపీఐ సేవల్లో అంతరాయం..




ప్రజా గొంతుక డెస్క్ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐలో మరోసారి అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఈ సేవలకు ఆటంకం ఏర్పడింది.ఎవరికైనా చెల్లింపులు చేస్తుంటే జరగడం లేదంటూ సామాజిక మాధ్యమాల్లో వందలాది మంది పోస్టులు పెడుతున్నారు. గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం వంటి యాప్స్ పనిచేయడం లేదు. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం.. మధ్యాహ్నం 12 గంటల సమయానికి దాదాపు వెయ్యి మందికి పైగా యూపీఐ సేవల్లో అంతరాయం గురించి ఫిర్యాదు చేశారు.దీనిపై ఎన్‌పీసీఐ స్పందించింది. సాంకేతిక సమస్య వల్ల చెల్లింపుల్లో అవాంతరం ఎదురవుతోందని పేర్కొంది. దీన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపింది. కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. ఇవాళ ఒక్కరోజే కాదు.. యూపీఐ సేవల్లో ఇటీవల తరచూ ఈ అవాంతరం ఎదురవుతోంది.

## వ్యక్తి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ లను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 12:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, దేవమ్మ గూడెం తాండ కు చెందిన లుంసావత్ రాజు ఆత్మహత్యకు ప్రయత్నించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న టైంలో సమయానికి హాజరై అతనికి సిపిఆర్ చేసి ప్రాణాపాయం నుంచి రక్షించిన శివంపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మహేందర్ మరియు విష్ణువర్ధన్ గార్లను అభినందించి శాలువాతో సన్మానించి 5,000 వేల రూపాయల పారితోషకం శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి మరియు పులిమామిడి నవీన్ గుప్తా.ఈ కార్యక్రమంలో శివంపేట సబ్ ఇన్స్పెక్టర్ మధుకర్ రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ దావూద్, కమలయ్య గారి వెంకటేష్, ప్రభు లింగం గౌడ్, షేక్ అలీ, ఇసు గారి అరుణ్ కుమార్, ఈసారపు రాజు గౌడ్, సరిగారి హరికృష్ణ, కమలయ్య గారి సురేష్, వగ్రీ మహేష్ యాదవ్, మహమ్మద్ షబ్బీర్ పాషా, జీడిపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గంగా జమునత హజీబ్ ఆధ్వర్యంలో ఈద్ మీలాప్ ప్రోగ్రాం

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది ఏప్రిల్ 12)

ఆహ్వానించువారు, గంగా జమున తహజీబ్ టీం మరియు వసీం భాయ్ తేదీ 13 ఏప్రిల్ 2025 సాయంత్రం ఏడు గంటలకు మెదక్ క్రిస్టల్ గార్డెన్ లో కుల మతాలకు అతీతంగా ఈద్ మీలాప్ ఈ కార్యక్రమంలో వీచ్చేసి విజయవంతం చేయగలరని ఆహ్వానం ఇవ్వడం జరుగుతుంది.






## హనుమాన్ జయంతి శుభాకాంక్షలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హనుమాన్ జయంతి అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంతోషం, ఆనందం తీసుకురావాలని... స్వామి వారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ మనతో ఉండాలని కోరుకుంటున్నానులి...సబితాఇంద్రారెడ్డి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే...

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాపూర్ దేవతల గుట్ట శ్రీ. స్వయంభు ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి కి వేద పండితులు స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసినారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మాట్లాడుతూ,.....శ్రీరాముడు అరణ్యవాసంలో ఉన్నప్పుడు, ఆంజనేయ స్వామితో శ్రీరాముడికి అనుబంధం ఏర్పడుతుంది.అది ఎలాంటిదంటే రావణుడు సీతామాతను అపహరించుకు పోయినప్పుడు, తిరిగి సీతామాతను శ్రీరాముడికి అప్పగించేంత వరకు ధర్మకార్యంలో శ్రీరాముడికి అండగా ఉంటాడు.రావణాసురుడి అంతం తర్వాత...ఈ విజయం హనుమంతుడు లేనిదే మనకు దక్కేది కాదు అని,ఎప్పుడైతే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందో, ఆరోజే ప్రజలందరికీ శ్రీరాముడు ప్రకటించిన మాట.అప్పటినుంచి చైత్ర శుద్ధ పౌర్ణమి రోజు, హనుమాన్ విజయోత్సవంగా జరుపుకుంటాము. (ఏప్రిల్ 12 ) అని యొక్క అమృత వాక్యలు వినిపించారు..ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరోనా కాలంలో ఒక్కరికి ఐదు కిలోల బియ్యం ఇచ్చిన ఘనత కేంద్రం దే....

ప్రజా గొంతుక న్యూస్// నర్మెట





గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని నర్మెట్ట మండలంలోని ఆగపేట, ఇప్పలగడ్డ గండిరామారం మరియు మొదలగు గ్రామాలలో కార్యక్రమాన్ని కన్వీనర్ సొక్కం అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా %ూఎజ% సెంటర్స్, అంగన్వాడి సెంటర్స్, రేషన్ షాప్స్, మొదలగు వాటిని సందర్శించి సన్న బియ్యం ఇస్తున్నటువంటి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి ఆగ పేటలో పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతో మాత్రమే ఈరోజు అంగన్వాడి సెంటర్లు,%ూఎజ% సెంటర్లు,రేషన్ షాప్స్ లు నడుస్తున్నాయి అని అన్నారు.గ్రామ పంచాయతీల అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులద్వారానే జరుగుతున్నాయని 100 రూపాయలలో 90 రూపాయలు నరేంద్ర మోడీ గారి కేంద్ర ప్రభుత్వమిస్తుంటే కేవలం 10రూపాయలు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తూ, మొత్తం మేమే ఇస్తున్నాము అనడం హాస్యాస్పదమని అన్నారు.కరోనా నాటి నుండి పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యాన్ని ఒకరికి 5 కిలోలు చొప్పున ఇస్తున్న ఘనత కేవలం కేంద్రం ది అన్నారు. గత %దీ=ా% ప్రభుత్వం ఆరు కిలోలు ఇవ్వాల్సి ఉండగా కేవలం ఒక కేజీ మాత్రమే ఇచ్చింది అని అదే తంతును నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ ఈరోజు రేషన్ షాప్ ల ద్వారా పేద ప్రజలకు ఇస్తున్నటువంటి సన్న బియ్యం పూర్తిగా మేమే ఇస్తున్నాం అని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు నిశిత%శీ%గా అన్ని గమనిస్తూనే ఉన్నారు అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో ఎప్పుడు ఎలక్షన్స్ వచ్చిన కాషాయ జెండా ఎగరం తద్యమన్నారు .ఈ కార్యక్రమంలో గావ్ చలో బస్తి చలో కార్యక్రమం యొక్క గ్రామాల ఇన్చార్జులు మండల ఉపాధ్యక్షులు జహంగీర్ మరియు మండల కార్యదర్శి మెతుకు సిద్దులు,మండల ఉపాధ్యక్షులు చెవుల రాజు,బూత్ అధ్యక్షులు పెండ్లి శివ,గరిగే మల్లేష్,యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు మారబోయిన ప్రదీప్,కార్యదర్శి రాజబోయిన అనిల్, సీనియర్ నాయకులు గౌరబోయిన శివ, మెడబోయిన మధు,పిట్టల శ్రీకాంత్, ముప్పిడి రాకేష్,గౌరబోయిన కుమార్,వద్దుల కరుణాకర్,భవాండ్లపల్లి సుధాకర్, గద్ద రవి,ముక్కెర సంపత్, వంగ సంపత్,చెవుల గణేష్,వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## జై శ్రీరామ్ - జై హనుమాన్

హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన కెఎల్ఆర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో ఆర్కేపురం డివిజన్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకున్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సహా వేద పండితులు స్వాగతం పలికి ఘనంగా లక్ష్మారెడ్డిని సన్మానించారు.

## వనజీవి రామయ్య మృతి ప్రకృతి ప్రపంచానికి తీరని లోటు .......బీపీ నాయక్

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్

50 ఏళ్ళు సంవత్సరాలు పైగా ప్రతిరోజు ఎవరో ఒకరు విమర్శిస్తున్న కూడా అవేవీ పట్టించుకోకుండా కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను పర్యావరణ పరిరక్షణకు అహర్నిశలు కృషిచేసిన యోధుడు మన వనజీవి దరిపల్లి రామయ్య గారు కాలం చేయడం అత్యంత బాధాకరం. ఇది యావత్ ప్రకృతి ప్రపంచానికి తీరని లోటు. నేటి యుగంలో పర్యావరణాన్ని ప్రేమించడం కాపాడడం అతిపెద్ద బాధ్యత, ఈ విధంగా కొన్ని తరాల వారికి వనజీవి రామయ్య గారు ఆదర్శప్రాయులు. వీరి కృషికి గాను యూనివర్సల్ గ్లోబల్ పీస్ గౌరవ డాక్టరేట్ మరియు భారత ప్రభుత్వం పద్మశ్రీ ఇచ్చి గౌరవించింది. ఖమ్మం బస్టాండ్ పరిధిలో ఒకరోజు ఒక యాక్సిడెంట్ అవ్వగా గాయపడ్డ ఒక పెద్దాయనను అంబులెన్స్ లో తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. అప్పటివరకు ఆయన వనజీవి రామయ్య గారు అని తెలియలేదు, యాదృచ్ఛికంగా ఆయనను మొట్టమొదటిసారిగా ఒక రోడ్డు ప్రమాదంలో కలుసుకున్నానని ఆ వెంటనే ఖమ్మం సూపరింటెండ్ ఆఫీసర్ కు తెలియజేసి మెరుగైన వైద్య చికిత్స ఇవ్వాలని కోరానని, వారి కుటుంబ సభ్యులు వచ్చే వరకు అక్కడే ఉండి ఆరోజు ఆయనతో హాస్పటల్లో గడపడం మరపురాని గుర్తులని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ గారు వనజీవి రామయ్య గారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అధికార ప్రభుత్వ లాంఛనాలతో వనజీవి రామయ్య గారి అంత్యక్రియలు జరగాలని,వనజీవి రామయ్య పేరిట ఖమ్మం నగరంలో అతిపెద్ద గ్రీన్ ల్యాండ్ నేషనల్ పార్క్ ను ఏర్పాటు చేయాలని కోరారు.వనజీవి రామయ్య జన్మదినాన్ని తెలంగాణ గ్రీన్ డే గా ప్రకటించాలని సూచించారు.వనజీవి రామయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వ ప్రోత్సాహకరాన్ని అందించాలని కోరారు.ప్రతి ఏటా విద్యార్థులచే, యువకుల చేత కోటి మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆపరేషన్ వనజీవి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కోరారు.



## ఆలయ అభివృద్ధి నిధులకై వినతి

రాయికల్ మండలంలోని రామాజిపేట్ గ్రామంలో గల





శ్రీసీత రామ ఆలయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్సి ఎల్.రమణ, జిల్లా బిజెపి పార్టీ ఇంచార్జ్ భోగ శ్రావణి లకు రామాజిపేట్ గ్రామస్థులు శనివారం వినతిపత్రం అందజేసారు. సానుకూలంగా స్పందించడం గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోలరాజు, మాజీ ఎంపీటీసీలు బొమ్మకంటి మురళీధర్, అన్నపురం సత్యం గౌడ్, బెజ్జంకి మోహన్, ఆకుల మహేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నూతన బోర్ మోటార్ ను అందజేసిన పబ్బ మహేష్ గుప్త.

నూతన బోరు మోటర్లు ను ప్రారంభించిన తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 12:





మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని గత కొన్ని నెలలుగా 2,7.8.9.వార్డుల ప్రజల కు నీటి సమస్య ఉందందున జట్ పంపు కొత్త బోరు మోటర్ నుబిగించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 15,000వేలు రూపాయల విలువచేసే నూతన బోరు మోటర్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్ గ్రామ శాఖ ముద్దగాళ్ల లక్ష్మి నరసయ్య వార్డు సభ్యులు బిజిలిపురం కృష్ణ, బాసంపల్లి పొచగౌడ్,వంజరి కొండల్, బాసంపల్లి రామాగౌడ్ దొడ్ల అశోక్, వరగంటి రమేష్ గుప్త,కమలయ్య గారి మల్లేష్,కమలయ్య గారి అర్జున్ కమలయ్య గారి కృష్ణ, పూస బలరాం గౌడిగూడెపు నర్సింలు,ఖదిర్, లష్కర్ గొండ స్వామి వజ్జ వెంకటేష్ పుల్లయ్య గారి నాగరాజ్,భలేష్,కమలయ్య గారి ఆంజనేయులు, గౌడిగూడెపు ఆంజనేయులు, దర్జా కొండల్, దర్జా శోభన్, కమలయ్య గారిశ్రీకాంత్, కమలయ్య గారి దిలీప్,కమలయ్య గారిఅరవింద్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మనువాదంపై పోరాడడమే పూలే కు అర్పించే నిజమైన నివాళి...

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మనువాదంపై పోరాటాలు చేయడమే నేడు జ్యోతిరావు పూలేకు అర్పించే నిజమైన నివాళి అని, మహనీయుల మాసమైన ఏప్రిల్ నెలలో కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. శుక్రవారం బోనకల్ మండలం రాపల్లి గ్రామంలో పూలే చిత్ర పటానికి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి కేవీపీఎస్ ప్రధాన కార్యదర్శ నందిపాటి మనోహర్, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ లు పూలమాలలు వేసి పూలేకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి గార్ల పాటి రమేష్ అధ్యక్షతన జరిగిన పూలే జయంతి సభలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల జాడ్యం మన దేశంలోనే ఉన్నదని వేల సంవత్సరాలు గా కులం పేరుతో ఆధిపత్యం చేస్తూ సామాజిక, ఆర్థిక దోపిడీ కొనసాగిన దానికి వ్యతిరేకంగా తమ జీవితాంతం పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారులని పూలే దంపతులను కొనియాడారు. నేడు దేశంలో పాలిస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ పాలకులు పచ్చి మతోన్మాద అవకాశవాద రాజకీయాలను నడుపుతూ దేశంలో వైషామ్యాలను రెచ్చగొడుతూ మరల పాతకాలపు నీచమైన రాచరిక వ్యవస్థలోకి తీసుకెళ్ళే దుష్ట ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు. పూలే స్ఫూర్తితో సామాజిక కుల అణచివేతలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిలారి సురేష్ కేవీపీఎస్ మండల కార్యదర్శి గార్లపాటి రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు ,కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ నాయకులు నోముల పుల్లయ్య, సిఐటియు మండల కన్వీనర్ వీరబాబు రాపల్లి సిపిఎం నాయకులు హనుమంతరావు మంద సత్యానందం, ఉప్పర శ్రీనివాసరావు కోట నాగరాజు వనవాసరావు గంగదేవుల నరసింహారావు, అచ్చారావు పెద్దప్రోలు కోటేశ్వరావు పెద్దపోలు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జై శ్రీరామ్, జై హనుమాన్ నామాలతో మర్మోగిన కొండగట్టు

బొజ్జ పోతున్న పార్కింగ్ స్థలం నుండి ఆలయం వరకు ఉచిత బస్సు సౌకర్యం దీక్షపరులతో కాషాయ మయంగా మారిన కొండగట్టు పరిసర ప్రాంతాలుఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసిన పోలీసులు ప్రజా గొంతుక/మల్యాల






జగిత్యాల జిల్లా లో ప్రముఖ పుణ్య క్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట, కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని ప్రత్యేక అలంకరించారు. కొండగట్టులో స్వాములతో కిటకిటలాడుతుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించారు. బొజ్జ పోతన్న వద్ద గల పార్కింగ్ స్థలం నుంచి ఆలయం వరకు రెండు బస్సులను వేములవాడ డిపోకి చెందినవి ఏర్పాట్లు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.అధికారులు భక్తులకు ఎండ తీవ్రత పై అవగాహన కల్పించారు. స్వామివారి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి, ప్రక్క రాష్ట్రాల అన్ని దారుల నుండి దీక్షపరులు కాలినడకన కొండకు చేరుకుంటున్నారు. శుక్రవారం తెల్లవారుజామునుండే దీక్షపరులు మాల విరమణ చేస్తున్నారు. దీక్ష పరుల రాకతో కొండగట్టు పరిసర ప్రాంతాలు కాషాయమయంగా మారాయి. భారీగా భక్తుల రాకతో కొండగట్టులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేసినట్లు పోలీసులు తెలిపారు. జయంతి సందర్భంగా వాహన పూజలు, ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆదరణ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం...

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు











మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ముప్పా రామకృష్ణ, లక్ష్మీ గార్ల కుమారుడు ముఖేష్ (అమెరికా)పుట్టిన రోజు సందర్భంగా మధిర పట్టణంలోని ఆదరణ ఫౌండేషన్ లోని అనాధలకు అభాగ్యులకు అన్నదన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముఖేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.ముప్పా రామకృష్ణ గారు మధిర సేవాసమితిలో భాగంగా ఉంటూ నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని మునుముందు సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు సహాయ సహకారాలు చేస్తూ ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ వారి వారి పుట్టినరోజులు పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు చేస్తూ లేని వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు, మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, దాచేపల్లి ముత్యాలు,వేములపల్లి శ్రీనివాసరావు, మధిర పౌర సమాచార సేవా కేంద్రం అధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, ఒట్టే సైదులు, దొడ్డ శ్రీనివాస రావు, కుంచం కృష్ణ రావు, చల్లా సత్యనారాయణ,మాచర్ల శ్రీనివాసరావు,ఏలూరు దుర్గ ప్రసాద్, కోన నరసింహారావు, వేముల నవీన్ కుమార్ బాహటం వనజ, నేరెళ్ల శ్రీనివాసరావు, బాహటం శ్రీనివాసరాజు కష్టాల సతీష్ గాలి ప్రసాద్, దాచేపల్లి రాము చలువాది కృష్ణమూర్తి (ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్), నకిరికంటి గోవింద్, చెడే అయ్యప్ప,ఎస్ కే జానీ తదితరులు పాల్గొన్నారు.



# రజతోత్సవ సభ ను జయప్రదం చేయండి

క్లస్టర్ ఇన్చార్జి న్యాయవాది మోటురి రవి
ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

నర్సంపేట రూరల్ మండలలోని జి.జి.ఆర్ పల్లె(గుర్రాల గండి రాజపల్లి)గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని ప్రచురించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జి న్యాయవాది మోటురి రవిమాట్లాడుతు తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వములో పార్టి ని స్థాపించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ సభ ను పార్టి ఏర్పాటు చేస్తుంది అని ఈ సభకు అందరు కదిలి జయప్రదం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్టి నీ ఏర్పాటు చేసి తెలంగాణా రాష్ట్రాన్ని సాధించి 10 ఏళ్లు తెలంగాణ రాష్ట్ర అభ్భివృద్ధికి కీ పాటుపడిన పార్టి మన పార్టి అనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుత్తురు కోమల – రమేశ్,మాజీ ఎంపీటీసీ బండారి శ్రీలత – రమేశ్,గ్రామ పార్టి ప్రధాన కార్యదర్శి పురాణి రవీందర్,మండల పార్టీ ఉపధ్యక్షుడు అల్లి రవి,యాదవ సంఘం అధ్యక్షుడు తుత్తురు సాంబయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్రీ కుమారస్వామి,మండల నాయకుడు కత్తుల కుమారస్వామి,గురిజాల గౌడ సంఘం అధ్యక్షుడు మంచిక దేవేందర్,దుగ్గొండి మండల యూత్ నాయకుడు బాణోత్ జై కుమార్,గురిజాల మాజీ ఛైర్మన్ కొమ్మ రవి,తుత్తురు వెంకటేష్,గుంటూర్ పల్లి గ్రామ ఇన్చార్జి సంగెం శ్రీకాంత్,తుత్తురు దేవేందర్,మూలం రాజు,జక్కుల అనిల్,మంద బాలయ్య,బర్ల కుమారస్వామి,జక్కుల కనకయ్య,పురాని ఎల్లయ్య,మూలం ఐలయ్య తదితరులు ఉన్నారు.

# వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన – బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//



బి.ఆర్.ఎస్ పార్టీ 25 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నేల 27 వ తేదీన ఎల్కతుర్తి లో జరగనున్న రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని పార్టీ అధ్యక్షులు చింతకింది సురేష్ ఆధ్వర్యంలో స్థానిక నర్మేట్ట లో ఈ రోజు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రతి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు – కార్యకర్తలు కంకణ బద్దులై సభకు అన్ని గ్రామాల నుండి భారీగా జనాలను తరలించి విజయవంతం చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో నర్మేట్ట, తరీగొప్పుల మండలాల బి.ఆర్.ఎస్ పార్టీ కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు– నాయకులు తేజావత్ గోవర్ధన్ నాయక్, %వీణ%. గౌస్, ఆమెడపు కమలాకర్ రెడ్డి, మంకేన ఆగిరెడ్డి, నీరటి సుధాకర్, కంతి రాజలింగం, పిట్టల రాజు,నక్కల రవి, ప్రజ్ఞాపురం అంజయ్య, చేర్యాల సత్యనారాయణ, ముక్కెర రామస్వామి, మహేశ్వరం రాధాకృష్ణ,గడపురం శశిరత్, బేదదం సుధాకర్, కొన్నే చంద్రయ్య, షేనిగరం నరేష్, కాల్వ శ్రీకాంత్, ముక్కెర మహేందర్, కన్నెబోయిన అంజయ్య, ఆమెడపు కిరణ్ కుమార్ రెడ్డి, మేకల రాజాలు, కొన్నే కనకయ్య మారబోయిన కరుణాకర్, నక్కల సిద్ధులు,నిమ్మకంటి అంజయ్య, బత్తుల లక్ష్మీనారాయణ, బండి సాయిలు, ప్రజ్ఞాపురం శ్రీకాంత్, పోలుసానిరాజు,చింతల కృష్ణా,మంజ్య తదితరులు పాల్గొన్నారు. లి




# కోటికి పైగా మొక్కలు నాటిన పకృతి ప్రేమికుడు రామయ్య

పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం %-% తెలంగాణకు తీరని లోటు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

పచ్చదనానికి ప్రతిరూపంగా నిలిచిన పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మృతితో తెలంగాణ రాష్ట్రం ఒక మహోన్నత పర్యావరణ సమరయోధుణ్ని కోల్పోయింది.భవిష్యత్ తరాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని,వయస్సును లెక్కచేయకుండా కోట్లాది మొక్కలను నాటి,పచ్చదనాన్ని పరిరక్షించిన ఆయన సేవలు అసమాన్యమైనవిగా నిలిచిపోతాయి.రామయ్య నాటిన ప్రతి మొక్క ప్రజల మనసుల్లోనూ,ప్రకృతిలోనూ జీవించి ఉంటుంది.ఆయన జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం.ఈ సందర్భంలో ఆయన కుటుంబ సభ్యులకు,అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. వనజీవి రామయ్య కు శ్రద్ధాంజలి. ఓం శాంతి.



# నేడు మహేశ్వరం మండలలో కరెంట్ అంతరాయం

132 కె.వి సబ్ స్టేషన్ లైన్లు వేయడం జరుగుతుంది మహేశ్వరం ఏఈ చక్రపాణి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం లో ...

రేపు అనగా 13 వ తేది ఆదివారం రోజు 132కేవీ కందుకూరు సబ్ స్టేషన్ కు లైన్లు వేయుటకు గాను ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు వెస్ట్ కోస్ట్, ప్రీమియర్,రెన్యూసిస్, ప్లాస్టిక్ పార్క్, మంఖల్ ఇండస్ట్రియల్ ఏరియ, ఫ్యాబిసిటీ ఇండస్ట్రియల్ ఏరియా, మలబార్ గోల్డ్, విప్రో, ప్రీమియం, రాంకీ, కావూరి హిల్స్, విశాల్, ప్రజయ్, బిటిఆర్ , ఎలక్ట్రానిక్ సిటీ, ఇమాంగూడ, రాచలూరు గేట్, పెద్దమ్మ టెంపుల్ మరియు మండలం లోని వ్యవసాయానికి విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున వినియోగ దారులు సహకరించగలరు చక్రపాణి విద్యుత్ ఏఈ మహేశ్వరం



# హనుమాన్ జయంతి శుభాకాంక్షలు... పారిజాత నరసింహారెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామంలో దేవతల గుట్టలో వెలిసిన స్వయంభు ఆంజనేయ స్వామి హనుమాన్ జయంతి సందర్భంగా దర్శనార్థమై ముఖ్య అతిథులుగా విచ్చేసిన మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ లు ఎన్ఎస్ యుఐ నాయకులు యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్రగ్రామస్తులు పాల్గొనడం జరిగినది జైశ్రీరామ్ జై జై శ్రీరామ

# గ్యాస్ కలెక్షన్ ఈ కేవైసీ చేయించుకోకపోతే.... కలెక్షన్ కట్

ఇండియన్ గ్యాస్ ఏజెన్సీమహేశ్వరం
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామ ప్రజలకు తెలియజేయమనగా మీ యొక్క గ్యాస్ కనెక్షన్ ఉన్నవాళ్లు ఈకే వేసి చేయించగలరు మీ యొక్క గ్యాస్ ఏజెన్సీ కాడ పోయి చేయించుకోగలరు లేకపోతే మీ ఊరికి వచ్చే అబ్బాయి డెలివరీ బాయ్ ద్వారా చేసుకోగలరు ఈ కేవైసీ తప్పనిసరిగా.చేయించుకోవాలి లేకపోతే మీ గ్యాస్ కనెక్షన్ ఆగిపోతుంది ఇట్లు మీ రూమా ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ మహేశ్వరం

# ప్రారంభానికి అన్ని హంగులతో ముస్తాబైన కనకదుర్గమ్మ ఆలయం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా









భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల భక్తుల ఐదేళ్ల కల సాకారం కాబోతోంది. కనకదుర్గమ్మ ఆలయం కట్టించాలనే తలంపుతో ఐదేళ్ల క్రితం ప్రారంభించిన ప్రయత్నాలు విజయవంతం అయ్యాయి. ఆలయ కమిటి సభ్యులు మొక్కవోని దీక్షతో నిర్మాణం చేపట్టి పూర్తిచేసారు. ఈ నెల 16 న వేదపండితులు ఆద్వర్యంలో అమ్మవారి విగ్రహ మహోత్సవం జరగనుంది. ఇందుకుగాను ఆలయ కమిటీ ఏర్పాట్లను చేస్తోంది. చర్ల మండలంలో కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం లేకపోవడంతో భక్తులంతా కలసి మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న గుట్టపై 2017 సంవత్సరంలో అమ్మవారి ఫోటోను పూరిపాకలో ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించటం ప్రారంభించారు. అనంతరం 2019లో అమ్మవారికి చిన్న రేకుల షెడ్డు వేసి అందులో విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ లోగా ఆలయ కమిటి సభ్యులు రెడ్డి శ్రీనివాసరావు, మండలోజు వీరాచారి, కేశంశెట్టి రవిచంద్రబాబు,రౌతు నరసింహారావు,చెరుకూరి సుబ్రహ్మణ్యం, తంగళ్ళపల్లి శంకరాచారి.కణితి నాగరాజు.దుర్గాప్రసాద్ భవాని కలిసి అమ్మ వారికి శాశ్వత ఆలయం నిర్మించాలని తలంచారు. అనుకున్నదే తడువుగా మొదట కమిటీ సభ్యులు తమకు తోచిన విరాళం అందచేసి 2020 లో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.అనంతరం గ్రామస్తుల నుండి విరాళాలు సేకరించారు.అయినప్పటికీ ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు సరిపోకపోవడం తో మరింత మంది దాతల నుండి విరాళాలను సేకరించారు.ఒక్క పైసా వృధా కాకుండా పట్టుదలతో ఆలయ నిర్మాణం అన్ని హంగులతో పూర్తిచేసారు. సుమారు కోటి రూపాయల వ్యయంతో వేల మంది భక్తుల ఆంకాక్షలను అనుగుణంగా అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఆలయాలనికి నలువైపులా నాలుగు ఉప ఆలయాలుగా విఘ్నేశ్వర, శివుడు, సుబ్రహ్మణ్య స్వామి, వారాహిమూర్తి ఆలయాలను నిర్మించారు.ఆలయం పరిసరాల్లోనే నవగ్రహ మండపం నిర్మించారు.ఆలయం ఎదురుగా 21అడుగుల భారీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసారు.ఆలయం చుట్టు పక్కల ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా తీర్దిదిద్దుతున్నారు.ఆలయ నిర్మాణం పూర్తికావడంతో ఈ నెల 16 వ తేదీన బుధవారం ఉదయం 11.12 నిముషాలకు వేలాదిమంది భక్తుల కోలాహలం నడుమ శ్రీ కనకదుర్గ రజత యంత్ర విగ్రహ ప్రతిష్టా మహోత్సవంతో పాటు నాలుగు ఉప ఆలయాలలో విగ్రహాలను ప్రతిష్టించనున్నారు.తూర్పు గోదావరి జిల్లా మాచవరం గ్రామానికి చెందిన వేదపండితులు విలపర్తి వీరభద్రశర్మ, ఉపబ్రహ్మ కామేశ్వ శర్మ. ఆద్వర్యంలో ఈ నెల 12 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు విఘ్నేశ్వర పూజలు, వివిధ శాంతి పూజా కార్యక్రమాలు, హెూమాలలను నిర్వహించనున్నారు. ఇందుకు గాను రెడ్డి శ్రీనివాస్ నేతృత్వంలోని ఆలయ కమిటి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది.ఈ సందర్భంగా కనకదుర్గమ్మ ఆలయ కమిటి అద్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూఆలయ నిర్మాణంలో దాతల సహకారం మరువలేనిదని అన్నారు. ఆలయ నిర్మాణం సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు.అన్ని రకాలుగా సహకరించి ఇంతటి మహత్ కార్యక్రమంలో నాకు అండగా నిలిచిన కమిటి సభ్యులు, భక్తులకు కృతజ్ఞతలు. ఈ నెల 16 వ తేదీన జరగనున్న విగ్రహ ప్రతిష్టా మహోత్సవంకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే.

అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్ పల్లి రోడ్డు లో శ్రీ బండ బావి ఆంజనేయస్వామి దేవాలయంహనుమాన్జయంతిసందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకుని స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగింది. హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన భక్తులకు వడ్డించడం ఎమ్మెల్యే ఎమ్మెల్యే గారు మాట్లాడుతూప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలుఆంజనేయ స్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గంలోనిరైతులు,ప్రజలందరూసుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని అన్ని వ్యాపారాలు సంస్థలు దినదిన అభివృద్ధి చెందాలి మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి ,నరహరి శ్రీనివాసులు , దౌలు, సుధాకర్ నాయకులు గోవిందు,వంట భాస్కర్, హనుమంతు ఆంజనేయులు, మధు పరుశు రాముడు, వీరేష్, రాజు, అనిల్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం 2020 లో మహమ్మారి కరోనాతో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే ముక్తార్ పాషా మృతి చెందాడు.ఆయన మరణానంతరం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో 55 అడుగుల స్థూపాన్ని నిర్మించడం జరిగింది.ఈ నెల 15న బయ్యారంలో జరిగే స్థూపావిష్కరణ ను బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఈరోజు రైటర్ బస్తి లో కార్మికుల దగ్గర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం దీన్ని ఉద్దేశించి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య మాట్లాడుతూ కామ్రేడ్ ముక్తార్ పాషా విప్లవ ఉద్యమంలో కార్మిక రంగంలో తన పాత్ర ని మరువలేనిదని వారన్నారు.గోదావరిలోయ బొగ్గు గాని కార్మిక సంఘం,సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ ,పెంకు ఫ్యాక్టరీ ఫెడరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ నిర్మాణంలో అనేక రంగాలలో తన పాత్ర తన కృషి ఉందని ఆయన అన్నారు.మరో పక్క బడుగు బలహీన వర్గాల కోసం ఆదివాసీల హక్కుల రక్షణ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి పోడు భూములను పంచిపెట్టి జైల్లో నిర్బంధాన్ని ఎదుర్కొన్నాడని ఆయన అన్నారు.పెంకు ఫ్యాక్టరీల కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో వారికి వేతనాలు పెంచడంలో, ఆదివాసీల జీవన ఆధారమైన తునికాకు సేకరణ చేయించడంలో రేట్లు పెంచడంలో ముందుండి కొట్లాడాడని వారన్నారు.సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నిర్మాణంలో తన పాత్ర వారికి బ్యాంకు వేతనాలు రావడానికి ఎన్నో ఉద్యమాలు నిర్మించాడని సింగరేణి యాజమాన్యంతో కొట్లాడి నిలబడ్డాడని వారన్నారు. అలాంటి కార్మిక ఉద్యమ నాయకుల మరణం మరవలేము. నిరంతరం కార్మికుల కోసం కృషి చేసిన కామ్రేడ్ ముక్తార్ పాషా బహిరంగ సభకు కార్మికులు కర్షకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వర్ రావు,జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,ఏరియా నాయకులు నరసింహ,రామకృష్ణ,కృష్ణ,కొండల్,కరుణ,నాగలక్ష్మి,సంధ్య,పద్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి.

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజా గొంతుక):






గద్వాల పట్టణంలోని డాక్టర్ సరళా దేవి మోహన్ రావు కుమారుడు సాయి సుధీంద్ర వెడ్స్ దేవకి దేవివారి నివాసంలో జరిగిన రిసెప్షన్ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డిబండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంట మన్నాపురం మహబూబ్, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, యం ఆర్ ఫ్ వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# పేరిణి నాట్యమే నా జీవితం..

ప్రముఖ నాట్య గురువు పేరిణి సందీప్ నా ఆరాధ్య దైవం. కుసుమ సముద్రం గ్రామానికి చెందిన పేరిణి గణేష్ పేరిణి నాట్యమే తన జీవితం అంటూ జీవితం కొనసాగిస్తున్నారు.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామానికి చెందిన పేరిణి గణేష్



పేరిణి నాట్యమే తన జీవితం అంటూ తన అమూల్యమైన బావి జీవితాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాది మారుమూల అడవి ప్రాంతానికి దగ్గరగా ఉన్న కుసుమ సముద్రం గ్రామం.మా తల్లిదండ్రులు అంజిలమ్మ,నర్సిములు పుట్టింది పల్లెటూరైనా పెరిగింది మాత్రం పట్టణంలో అన్నారు.తల్లిదండ్రులు ఉపాధి కొరకు హైదరాబాద్ కు వలస వెళ్లి కూలి నాలి పని చేసుకుంటూ ఉండే సమయంలో అక్కడే జిల్లా పరిషత్ హైదర్షాకోట్ పాఠశాలలో నేను చదువుతుండగా ప్రముఖ నాట్య గురువు పేరిణి సందీప్ ఒకసారి మా పాఠశాలకు వచ్చి పేరీణి నాట్యం గురించి వివరించారు.ఎలాగైనా ఆ నాట్యంలో చేరాలనే కోరికతో నేను పట్టుదతో ఆ నాట్యరంగంలోకి చేరడం జరిగిందని అన్నారు.అప్పటినుంచి నేను గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ పేరీణి నాట్యం నేర్చుకోవడం జరిగింది. ఈ నాట్యంతో పాటు నాయొక్క డిగ్రీ సెకండ్ ఇయర్ కూడా చదువుతూ మరియు డాన్స్ లోనే సర్టిఫికెట్ కోర్స్ చేస్తున్నానని తెలిపారు. ముఖ్యగా వాటితో పాటు ఎన్నో ప్రార్ధశానలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కెసిఆర్,కేటీర్ ముందు నాట్యం చేసి వారి మన్ననలు పొందడం జరిగినదని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రథసారథి ఎనుముల రేవంత్ రెడ్డి ముందర కూడా అద్భుతగా ఈ పేరీణీ నాట్య ప్రదర్శన ప్రదర్శించడం జరిగిందని సూచించారు.మండల స్థాయి,జిల్లాస్థాయి,జాతీయస్థాయిలో కూడా పేరీణీ నాట్య ప్రదర్శన చెయ్యడం జరిగిందని అన్నారు.ఇతర రాష్ట్రలకు వెళ్లి తన ప్రతిభను చాటి చెప్పేలా అనేక ప్రదర్శనలు ఇచ్చానని తెలిపారు.ముఖ్య మైన ప్రదేశాలలో రవీంద్ర భారతి,ఆంధ్రప్రదేశ్ తిరుమల తిరుపతి,శ్రీశైలం, వేములవాడ,రాజమండ్రిలో నాట్యం చేయడం జరిగింది.అదేవిధంగా ఆగస్ట్ 15 జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గోల్కొండ కోట కోటలో నా యొక్క ప్రదర్శన అద్భుతంగా ఇచ్చి ముఖ్యమంత్రి చేత అభినందనలు బహుమతి పొందడం జరిగింది.వచ్చిన అవార్డులు నంది, కళాప్రపూర్ణ, అనేక సత్కారాలు లభించాయని అన్నారు.నేను ఇప్పుడు వికారాబాద్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నూతనంగా పేరిణి గణేష్ ఆర్ట్స్ అకాడమీ డాన్స్ క్లాసెస్ ని ప్రారంభించాను. ఈ అకాడమీలో పదిమంది విద్యార్థులకు ప్రస్తుతం పెరిణి నాట్య శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఆసక్తి కలిగిన నాట్య కళాకారులు సద్వినియోగం చేసుకోవాలని పేరిణి గణేష్ సూచించారు.



# మహిళలకు ప్రత్యేక పారిశ్రామిక పార్కులు

ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు గ్రామీణ మహిళలకు ప్రాధాన్యం
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో : –

ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం హైటెక్స్ లో జూన్ 12 నుంచి 14 వరకు నిర్వహించనున్న "ఫుడ్ ఏ ఫెయిర్" రెండో ఎడిషన్ బ్రోచర్ ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం, హైటెక్స్ ఎగ్జిబిషన్స్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సంయుక్తాధ్వర్యంలో ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆహార ఉత్పత్తిదారులు, ఆహార శుద్ధి నిపుణులు, ప్యాకేజింగ్ ఇండస్ట్రీ నిపుణులు, చెఫ్స్ తదితరులు ఈ ప్రదర్శనలో పాల్గొని వివిధ అంశాలపై మేధోపర చర్చలు చేస్తారన్నారు. ఐటీ, ఫార్మా మాదిరిగానే వ్యవసాయ, వ్యవసాయాధారిత పరిశ్రమల రంగంలోనూ తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలపడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఈ రంగంలో రూ.16వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 7150 ఎకరాల్లో 14 స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్స్ ఉన్నాయని, రాబోయే రోజుల్లో టైర్ 2, టైర్ 3 నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యమిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 6800కు పైగా మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఉన్నాయని, కొత్తగా ఏర్పాటు చేసే ఔత్సాహికులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ మల్సూర్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ డైరెక్టర్ అఖిల్, "ఫుడ్ ఏ ఫెయిర్" నిర్వాహకులు శ్రీకాంత్,టీజీ శ్రీకాంత్,విశాల రెడ్డి, పరిశ్రమల శాఖ కమిషనర్ మల్సూర్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ డైరెక్టర్ అఖిల్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య మృతి ప్రకృతి ప్రపంచానికి తీరని లోటు.

బీపీ నాయక్.....ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



50 సంవత్సరాలు పైగా ప్రతిరోజు ఎవరో ఒకరు విమర్శిస్తున్న కూడా అవేవీ పట్టించుకోకుండా కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ సంతుల్యతను పర్యావరణ పరిరక్షణకు అహర్నిశలు కృషిచేసిన యోధుడు మన వనజీవి దరిపల్లి రామయ్య కాలం చేయడం అత్యంత బాధాకరం. ఇది యావత్ ప్రకృతి ప్రపంచానికి తీరని లోటు. నేటి యుగంలో పర్యావరణాన్ని ప్రేమించడం కాపాడడం అతిపెద్ద బాధ్యత, ఈ విధంగా కొన్ని తరాల వారికి వనజీవి రామయ్య ఆదర్శప్రాయులు. వీరి కృషికి గాను యూనివర్సల్ గ్లోబల్ పీస్ గౌరవ డాక్టరేట్ మరియు భారత ప్రభుత్వం పద్మశ్రీ ఇచ్చి గౌరవించింది. ఖమ్మం బస్టాండ్ పరిధిలో ఒకరోజు ఒక యాక్సిడెంట్ అవ్వగా గాయపడ్డ ఒక పెద్దాయనను అంబులెన్స్ లో తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. అప్పటివరకు ఆయన వనజీవి రామయ్య అని తెలియలేదు యాదృచ్ఛికంగా ఆయనను మొట్టమొదటిసారిగా ఒక రోడ్డు ప్రమాదంలో కలుసుకున్నానని ఆ వెంటనే ఖమ్మం సూపరిండెడ్ ఆఫీసర్ కు తెలియజేసి మెరుగైన వైద్య చికిత్స ఇవ్వాలని కోరానని, వారి కుటుంబ సభ్యులు వచ్చే వరకు అక్కడే ఉండి ఆరోజు ఆయనతో హాస్పటల్లో గడపడం మరపురాని గుర్తులని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ మనజీవి రామయ్య తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అధికార ప్రభుత్వ లాంఛనాలతో వనజీవి రామయ్య గారి అంత్యక్రియలు జరగాలనివనజీవి రామయ్య పేరిట ఖమ్మం నగరంలో అతిపెద్ద గ్రీన్ ల్యాండ్ నేషనల్ పార్క్ ను ఏర్పాటు చేయాలని కోరారు.వనజీవి రామయ్య జన్మదినాన్ని తెలంగాణ గ్రీన్ డే గా ప్రకటించాలని సూచించారు.వనజీవి రామయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వ ప్రోత్సాహకరాన్ని అందించాలని కోరారు.ప్రతి ఏటా విద్యార్థులచే, యువకుల చేత కోటి మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆపరేషన్ వనజీవి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కోరారు.



# ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో గుంతల మయమైన రోడ్డు సరి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలంలో సిరిపురం క్రాస్ రోడ్డు నుండి జాలిముడి వరకు నూతనంగా నిర్వహిస్తున్నటు వంటి రోడ్డు కాంట్రాక్టర్ పనులను త్వరగా పూర్తి చేయకపోవడం వల్ల ఆ రోడ్డు గుంతల మయి వచ్చే పోయే వాహనాల ప్రమాదానికి గురవుతున్నాయికాగా భట్టి విక్రమార్క ఆదేశాలతో క్లస్టర్ ఇన్చార్జిలు అద్దంకి రవికుమార్ దుంప వెంకటేశ్వర్ రెడ్డి పులిబండ్ల చిట్టిబాబులు పార్టీ కార్యకలాపాల నిమిత్తం మల్లవరం జారిముడి గ్రామాలు వెళ్ళగా అక్కడ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కరివేద రాంబాబు కొంగర వెంకటేశ్వరరావు బొగ్గుల కృష్ణారెడ్డి తడికమల్ల ప్రభాకర్లు ఇట్టి విషయాన్ని ఇన్చార్జిలకి చెప్పగా వెంటనే స్థానిక శాసనసభ్యులు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి గౌరవ మల్లు భట్టి విక్రమార్క కి ఫోన్ ద్వారా తెలియజేసినారు ఇట్టి విష యమై భట్టి విక్రమార్క అధికారులతో మాట్లాడి ప్రమాదకరంగా ఉన్నటువంటి ఆ రోడ్డు గుంటలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలనిఅధికారులకు ఆదేశించగా 20 నిమిషాల్లోనే లారీలతో వెట్ మిక్స్ మరియు డోజర్లు తో రోడ్డు మరమ్మతులు చేపట్టడం జరిగింది.ఇట్టి విషయంపై ఆ గ్రామ ఆయా గ్రామాల ప్రజలు భట్టి విక్రమార్క వేగంగా స్పందించి అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును సరి చేయించడం పట్ల హర్ష%శీ% వ్యక్తం చేస్తూ బీటి రోడ్డు పనులను త్వరితగతిన చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపినారుఈ కార్యక్రమంలో రొంపి మల్ల మల్లవరం జాలిముడి రామచంద్రపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన తెలంగాణారాష్ట్ర లో 2028 లో బీజేపీ ప్రభుత్వం కాయం

–బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు, యస్.రామచంద్రారెడ్డి,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజా గొంతుక):



తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశం సారం బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు ఎంపీ శ్రీమతి డికె. అరుణమ్మ సూచన మేరకు రాష్ట్రంలో గావు చలో బస్తి చెలో కార్యక్రమంలో భాగంగానేడు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం తిమ్మాజి పల్లి గ్రామంలో మండల అధ్యక్షులు బోయ.నాగరాజు ఆధ్వర్యం లోఏర్పాటు చేసిన గావుచలో బస్తి చలో కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి సందర్శించడం జరిగిందిగావ్ చలో బస్తి చలో కార్యక్రమంలో భాగంగా మొదటగా హనుమాన్ జయంతి సందర్భంగా హనుమంతుని దర్శించుకుని తథానంతరంతిమ్మాజి పల్లి గ్రామంలో దేవాలయం దగ్గర రచ్చబండ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాల, రైతులకు ఎరువు ల కు భారీ రాయితీ, పీఎం కిసాన్, గిట్టు బాటు ధర, స్థానిక సంస్థల కు నిధులు, దేశ భద్రత, గురించి విశ్వకర్మ పథకం గురించి ముద్ర యోజన పథకం గురించి నరేంద్ర మోడీ ప్రభుత్వం గురించి స వివరంగా వివరించి రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యము గురించి తెలిపి రాబోయే 2028 ఎన్నికలలో బీజేపీ ప్రభుత్వం తప్పకుండా గెలుస్తుంది అని అనంతరం తిమ్మాజి పల్లి గ్రామంలో రేషన్ డీలర్ల దగ్గర మాజీ జిల్లా అధ్యక్షులు బియ్యం పంపిణీ చేస్తూ సన్న బియ్యం లో కేంద్ర ప్రభుత్వం వాటా 80శాతం అని రాష్ట్ర ప్రభుత్వం వాటా కేవలం 20 శాతం అనిలిఈ ఉచిత బియ్యం పథకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం గురించి వివరించడం జరిగిందిఅంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడీ కేంద్రానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్నటువంటి సహకారాన్ని పిల్లలతో చర్చించడం జరిగిందిపిల్లలకుఅందిస్తున్నటువంటి పౌష్టిక ఆహారం గురించి గ్రుడ్డు పోషక పదార్థాల గురించి అంగన్వాడీ టీచర్ దగ్గర చర్చించడం జరిగింది అలాగే తిమ్మాజిపల్లి పురవీధులలో తిరుగుతూ అక్కడి ప్రజలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం గురించి కేంద్ర ప్రభుత్వంఅందిస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి గడపగడపకు వెళ్లి పురావీధులలో బిజెపి పార్టీ నినాదాలు చేస్తూ పార్టీ ప్రాముఖ్యతను వివరించడం జరిగిందిఅలాగే తిమ్మాజి పల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ స్కూళ్లను సందర్శించిఅక్కడ విద్యార్థినీ విద్యార్థులతో మధ్యాహ్న భోజన పథకం గురించి చర్చించడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులతో స్కూళ్లకు సంబంధించినటువంటి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ నాగరాజు శశి కుమార్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి నరసింహా అల్లంపూర్ సోషల్ మీడియా కన్వీనర్ వేణుగోపాల్ రెడ్డి లక్ష్మణ్ గౌడ్ కృష్ణ బీజేవైఎం ఉపాధ్యక్షులు వెంకట్ రాములు బూత్ అధ్యక్షులు రాఘవేంద్ర బి కే శ్రీను పరుష లక్ష్మణ్ రాము మొదలగు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు వివాహ,ఎంగేజ్ మెంట్ వేడుకల్లో పాల్గొన్న

ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని దాసరిపల్లి గ్రామంలో సాయి ప్రకాష్ వెడ్స్ మాధురి మరియు జమ్మిచేడు హరిత హొటల్ లో లింగేశ్ సంధ్య గార్ల కూతురు మానస వెడ్స్ ప్రశాంత్ వారి వివాహ మరియు ఎంగేజ్ మెంట్ కార్యక్రమానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతనవధూవరులకుశుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, గౌని శ్రీనివాస్ యాదవ్,శ్రీనివాస్, నాగరాజు అవనిశ్రీ, ప్రేమ్ రాజ్, భూపతి నాయుడు, అమ్రేష్ మీసాలకృష్ణన్న,ఆశన్న,సునంద్,చిన్న రాముడు, నాగేష్, నరేష్ వీరేష్, గొర్లతిమ్మప్ప,తదితరులుపాల్గొన్నారు.



# 2 లక్ష రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే.

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13(ప్రజా గొంతుక): గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండల కేంద్రానికి చెందిన టి.తిమ్మప్ప తండ్రి టి.తుగుర్ ఈరన్న మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్ష రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మునుగోడు అభివృద్ధి ప్రాధాత మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైనటువంటి చెక్కులను మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మర్రిగూడమండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన వి .సోమయ్య % రాములు కు,31,000 రూ:లు, మర్రిగూడ గ్రామానికి చెందిన,యు .అలివేలు %ఔ%%యాదయ్య 28 వేల రూ:లు, కొండాపురం యశోద %ష%% యాదయ్య కు 60 వేల రూ:లు కమ్మ గూడెం గ్రామానికి చెందిన ఆర్. జోజప్ప%వి%% చెన్నయ్య 28500 రూ:లు, భీమనపల్లి గ్రామానికి చెందిన వరుసు నగేష్ %ష%% మౌనిక 48 వేల రూ:లు ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎనమనేని రవీందర్రావు, మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి ,వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ ,మాజీ జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి ,మేతరి యాదయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి ,మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పోనుగొంటి శేఖర్ ,మాజీ సర్పంచి జంగిలి లక్ష్మీప్రసన్న రవి,పాక నగేష్ ,ఉప్పునూతల మల్లయ్య ,మాజీ ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం,వెంకటంపేట బాలయ్య మార్నేని ప్రశాంత్, గ్యార మల్లయ్య, మాధగోని శ్రీనివాస్ ,గ్యార వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## పద్మశ్రీ మందకృష్ణమాదిగ

## దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

### మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ బక్కని.రవి మాదిగ

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):చెట్టు ఎంత గట్టిగా ఉన్నా..
కాలాన్ని బట్టి ఆకులు.. పూలు రాలిపోతూ ఉంటాయి.
అలా అని.. చెట్టు ఎక్కడ తన స్వభావాన్ని మార్చుకోదు.
అలగే కృష్ణమాదిగ కూడా......
అలాగే మనం ఎంత నీతిగా బతికినా కూడా.. కష్టాలు, కన్నీళ్లు వస్తూ ఉంటాయి.. పోతూ ఉంటాయి.
అలా అని.. భయపడి పోతామా?
అట్లాగే కృష్ణమాదిగ కూడా.......
ఇక్కడ మనం నేర్చుకోవాల్సింది.. తడబడటంబికాదుబినిలబడటం.ఏదేమైనా
వీలైనంతవరకు సాటి మనిషికి సహాయం చేస్తే.. వాళ్ళు మనల్ని గుండెల్లో పెట్టుకొని పూజిస్తారు.
పై సందేశం అచ్చు గుద్దినట్టు అన్నగారి కుటుంబానికి సరిపోద్ది. కుటుంబాన్ని మనం స్ఫూర్తిగా.. ఆదర్శంగా తీసుకుందాం.
సమాజసేవకే అంకితమైన ..
ఈ పుణ్య దంతులిద్దరు.. మరియు వకుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో.. పది కాలాలపాటు చల్లగా ఉండాలని.. సమాజ ఆశీస్సులు ఎప్పుడూ వీరికి తోడు నీడగా ఉండడమే కాదు.. వీరిని ఎల్లకాలం కాపాడుకుంటామని విజ్ఞప్తి చేస్తూ.... మరొకసారి మనస్ఫూర్తిగా..

మీ......
ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల్ ఇన్చార్జ్
ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు
బక్కని.రవి మాదిగ



# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక!

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుముదిగొండ మండలం వల్లభి గ్రామంలో భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్134 వ జయంతిని పురస్కరించుకొనివిగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు కావునఖమ్మం జిల్లాలో ఉన్న యం ఎస్ పి యం ఆర్ పి ఎస్ యం ఇ యఫ్ వి ఎహె పి ఎస్ యం ఎస్ యఫ్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు డప్పు దళాలతో బయలుదేరిఉదయం 10 గంటలకు ముదిగొండ మండల కేంద్రానికి రావాలని పిలుపునిస్తున్నాము సామాజిక ఉద్యమాభివందనాలతో!తూరు గంటి అంజయ్య మాదిగ యం ఎస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులుబెల్లంకొండ రవి మాదిగయం ఆర్ పి ఎస్ ఖమ్మం జిల్లా నాయకులుచాట్ల భాస్కర్ మాదిగయం ఎస్ పి కొనిజర్ల మండల అధ్యక్షులు కొర్ల కంటి రవి మాదిగ యం ఆర్ పి ఎస్ మండల అధికార ప్రతినిధి సుధాకర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖ హనుమాన్ కు నూతన మకరతోరణం అలంకరణ



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్శ్రీ హనుమాన్ విజయోత్సవ రోజు సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని మణికంఠ నగర్ లో శ్రీశ్రీశ్రీ మరద్వతి (మద్దెలమ్మ) అమ్మవారి దేవాలయంలో స్థాపించిన శ్రీ శ్రీశ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు.గోశిక స్వామి పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంచముఖ హనుమాన్ కు అభిషేకం నిర్వహించి.నూతన మకర తోరణం అలంకరించి.పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యదర్శి గోశిక రవి. గుర్రం నరసింహ.వనం రాజు.బాల్యం చంద్రయ్య. గోసిక నరసింహ.వనం ధనంజయ.కోడి వనిత.వనం జయశ్రీ. గోశిక కరుణాకర్. గోశిక బిక్షపతి.గోశిక బాలరాజు.బడుగు బాలరాజు. గోశిక పాండు.గోశిక పురుషోత్తం.పురోహితులు గంజి నర్సింహులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్): శ్రీ వీర హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కర్మన్ ఘాట్ లోని హనుమాన్ దేవాలయం నుండి నిర్వహించినటువంటి శ్రీ వీర హనుమాన్ విజయ యాత్రకు పరమ పూజ్య కమలానంద భారతి స్వామీజీ హాజరై యాత్రను ప్రారంభించారు. ఈ యాత్రలో విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ , రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ , భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు, వివిధ క్షేత్రాల నాయకులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పలు వివాహ మహోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీమంత్రి

### నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లాలో పలు వివాహ శుభకార్యములకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి




# ఘనంగా చోటా స్కూల్ వార్షికోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ లోగల చోటా పాఠశాల వార్షికోత్సవం ఘనంగా శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి స్థానిక మాజీ 9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు -అరుణ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు.విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో,నాట్యలతో అలరించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ. విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని,తల్లితండ్రులకు పేరు గాంచే విధంగా ఎదగాలని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ క్రాంతి,అధ్యాపక బృందం విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.



# దైవభక్తి ఉన్నవారికే ఆలయ కమిటీలో స్థానం

## ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ఆర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ ఆర్కేపురం డివిజన్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారంలో లక్ష్మారెడ్డిదైవభక్తి, దేవుడి పట్ల నమ్మకం ఉన్న ఆలయ కమిటీలో స్థానం కల్పించామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆర్కేపురం డివిజన్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ముఖ్య అతిథిగా కేఎల్ఆర్ పాల్గొన్నారు.ఈసందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి ఎన్ని నిధులు కావాలన్న ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గారు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.నూతన పాలకవర్గ ఛైర్మన్ తాలటి. రమేష్ నేత సహా 13మంది సభ్యులు కలిసి కట్టుగా గుడి అభివృద్ధికి కృషి చేయాలని కిచ్చెన్న కోరారు.ఆర్కేపురం డివిజన్ లోని కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేఎల్ఆర్ సహా నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.అంతకు శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు లక్ష్మారెడ్డి.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ నేత, మధుసూదన్ రావు, ధన్ రాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానమునకు విగ్రహం వితరణ.

గద్వాల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజా గొంతుక): గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దాలోనిపల్లి గ్రామంలో స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానమునకు ఐదు కె జీల విగ్రహం 5 లక్షల 90 వేల రూపాయలు విలువ గల విగ్రహాన్నిరెండు రోజుల ప్రతిష్ట కార్యక్రమం ఏర్పాటు చేసి నేడు స్వామివారికి మాజీ సర్పంచ్ దామోదర్ కొడుకులు, టీచర్ నరసింహులు, డిగ్రీ లెక్చరర్ సత్యన్నా వారి కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ రామకృష్ణ వాళ్ళ సతీమణి చిట్టెమ్మ స్వామివారికి సమర్పించుకొని పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.



## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి’

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు శనివారం రోజున శివనగర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.....ఈనెల 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ-మురళీధర్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుంది.కావున అంబేద్కర్ వాదులు ప్రజాసంఘాల నాయకులు రాజకీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపెల్లి శ్రీనివాస్,వరంగల్ జిల్లా కొండా యువసేన జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల శివ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీరాం రాజేష్,దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘీ ఎలేందర్,రాచర్ల రాజేందర్,సోమన్న,కొత్తూరు రాజు,జన్ను గోవర్ధన్,అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లింగోజిగూడెం ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛభారత్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ" గావ్ చలో బస్తీ చలో"ప్రోగ్రాం లో భాగంగా ఈరోజు చౌటుప్పల మున్సిపాలిటీ లోని 2వ వార్డు పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో మరియు 3వ వార్డు లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక ఆధ్వర్యంలో "స్వచ్ఛభారత్ "ప్రోగ్రాం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లింగోజిగూడెంలో నిర్వహించడం జరిగినది. అదేవిధంగా హనుమాన్ జయంతి పురస్కరించుకొని శ్రీ ఆంజనేయ స్వామికి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య చౌటుప్పల పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య, జిల్లా నాయకులు ఎడ్ల మహేశ్వర్ రెడ్డి,కిసాన్ మోర్చా మాజీ పట్టణ అధ్యక్షులు బండారు మహేందర్ రెడ్డి, ఊదరి రంగయ్య,పల్లె వెంకట్ రెడ్డి,పర్నే అంజిరెడ్డి ,పర్నే రవీందర్ రెడ్డి, బత్తిని దాసు, గుండె పల్లి వెంకటరెడ్డి ,బొడ్డు మల్లేశం, ఎర్ర నరసింహ, ఊదరి శారద, 26వ, బూత్ అధ్యక్షులు బాత్ రాజు ప్రవీణ్, 27వ బూత్ ఇటికాల దామోదర్ రెడ్డి,పోలేపల్లి భాస్కర్,బోసి కృష్ణ ,బాతరాజు శంకరయ్య, పెద్దగోని లింగమయ్య, నూతనకంటి లక్ష్మయ్య, పిల్ల యాదయ్య, లింగస్వామి ,బంగారు రమేష్, గణేష్, పిల్ల బలరాములు, మిత్రులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 27 వ సారి కొండగట్టు గిరి ప్రదక్షిణ

ప్రజా గొంతుక ప్రతినిధి,/మల్యాల మల్యాల మండలం కొండగట్టు గిరిప్రదక్షణ చిలుకూరి బాలాజీ స్వామి శివాలయం ప్రధాన అర్చకులు శ్రీ సురేష్ ఆత్మరాం ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ గిరిప్రదక్షణ ప్రతి పౌర్ణమి రోజు జరుగుతుంది.కొండ చుట్టూప్రదక్షణ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ యువత లో భక్తి భావం పెంపొందించడానికి కి ఈ ప్రదక్షిణ చెయ్యటం జరుగుతుందన్నారు.రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులు గిరి ప్రదక్షణలో పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకొని వెళ్లినట్లు తెలిపారు.

# ముత్యంపేట లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



ప్రజా గొంతుక/మల్యాల ముత్యంపేట గ్రామంలోని శ్రీ అదిపెరుమాండ్ల దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్వామివారిని అభిషేకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేణుగోపాల్, నిర్వాహకులు తాళ్ల హరినాథ్, రఘుబాబు, జీవన్, మహేశ్వరరెడ్డి, వేణు, తదితరులు ఏర్పాట్లలో పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిరసన



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్ఐ సోషల్ మీడియా చైర్మన్ ఎర్రగోని నవీన్ యాదవ్ మునుగోడు ఎంఎస్పీ నాయకులు పోతగాని శివ గౌడ్ మండల అధ్యక్షులు బోయ నవీన్ డాకోజి అజయ్ భాస్కర్ ఎర్ర శ్రీధర్ బోయ శివ బుడ్డ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు అన్నదానకార్యక్రమం

## దాత ఇచ్చినవారు దామోదర్ నరసింహులు సత్యన్నా,

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజా గొంతుక ): గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దాలోనిపల్లి గ్రామంలో స్వయంభూ శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అమావాస్య రోజున సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా స్వామి కృపతో అన్నదాన కార్యక్రమం అన్నదాతల నుండి దేవస్థాన ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దాతలు :సద్దలోని పల్లి గ్రామానికి చెందిన, నివాసి దామోదర్ కొడుకులు నర్సింహులు సత్యన్నా స్వామివారికి ఇచ్చిన ముక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడి అర్చకులు పూజారి కృష్ణయ్య, పూజారి పాండురంగ స్వామి,అన్నదాన కమిటీ సభ్యులు,స్వామి వారి పూజల్లో పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపంపిణీ.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కులను మునుగోడు అభివృద్ధి ప్రాధాత మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైనటువంటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన వి .సోమయ్య కి 31,000 రూ:లు, మర్రిగూడ గ్రామానికి చెందిన యు. అలివేలుకి 28 వేల రూ:లు,కొండాపురం యశోద కి 60 వేల రూ:లు, కమ్మగూడ గ్రామానికి చెందిన ఆర్ .జోజప్ప కి 28500 రూ:లు భీమనపల్లి గ్రామానికి చెందిన వర్సు నగేష్ కి 48 వేల రూ:లు వీరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్రావు, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మేతరి యాదయ్య ,మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పోనుగొంటి శేఖర్, మాజీ సర్పంచి జంగిలి లక్ష్మి ప్రసన్న రవి, మాజీ సర్పంచ్ పాక నగేష్, ఉప్పునూతల మల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, వెంకటంపేట బాలయ్య , మారినేని ప్రశాంత్, గ్యార మల్లయ్య ,మాధగోనిశ్రీనివాస్, గ్యార వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువతకు ఆర్థిక భరోసా కల్పించే దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకునేందుకు దరఖాస్తు తేదీని మరొకసారి పొడిగించాలని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇలా అన్నారు శని ఆది సోమవారాలు సెలవులు కావడం వల్ల మరియు సైట్ ఓపెన్ కాకుండా ఇబ్బందులు పెడుతున్న దృశ్య అనేక రోజులుగా . యువత ఈ పథకానికి అప్లై చేసుకోవడం కోసం రోజులుగా ఎదురు చూస్తున్న సైట్మొరాయించటం వల్ల అతి కొద్ది మందికి మాత్రమే అవకాశం దొరుకుతుంది. ఈ సేవ కేంద్రాలు తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు పడి కాపులు కాస్తున్నారని ఆయన అన్నారు. ఏవైనా సర్టిఫికెట్ లేకపోయినా తర్వాత ఎడిట్ ఆప్షన్ ఇచ్చి అప్డేట్ చేసుకున్న అవకాశాన్ని కల్పించాలని కోరారు రెవెన్యూ అధికారుల సైతం కుల ఆదాయ సర్టిఫికెట్ లని త్వరగా దరఖాస్తుదారులకు అందించాలని కోరారు ఆఫ్లైన్లో దరఖాస్తులు ఇచ్చే అవకాశాన్ని కల్పించలని కోరారు. ప్రభుత్వ స్పందించి తేదీని పొడిగించకపోతే నిరుద్యోగుల తరఫున పెద్దఎత్తైన ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ పథకాన్ని పంపిణీ లో దళారీలు రాజకీయ పార్టీలు నేతలకు అవకాశం లేకుండా పారదర్శకంగా అందించాలన కోరారు.

# పోషణ పక్షం

సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాల పైన అవగాహన కార్యక్రమం కోయలగూడం ఐఎడబ్ల్యు సి లో సూపర్వైజర్ సువర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత స్థానిక ఆహార పదార్థాలు ఉపయోగించి అనుబంధ కూర వంటకాలను తయారు చేయడం పై ప్రదర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం గూర్చి ఐసిడిఎస్ సూపర్వైజర్ వివరించారు మల్లె దావాఖాన ఎం ఎల్ హెచ్ పి అశ్విని కూడా తల్లులకు అవగాహన కల్పించారు ఇందులో కోయలగూడెం ఐఎడబ్ల్యూ సి జె సులోచన ఎడబ్ల్యూహెచ్ జే రాజేశ్వరి తల్లు కే వర్షిత జె కళ్యాణి బి అశ్విని ఈ అక్షర ఏ నవ్య జి రమ్య కె రమ్య బి అనూష గంగ శ్రీలక్ష్మి పి అనిత తల్లులు పాల్గొన్నారు.

# అనుముల ప్రాజెక్ట్ హాలియా సెక్టార్ పరిధిలో, అంగన్వాడి సెంటర్లో,పోషణ పక్వాడా షెడ్యూల్ కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: హాలియా: ఏప్రిల్:12





అనుముల ప్రాజెక్ట్ హాలియా సెక్టార్ పరిధిలో, హాలియా.3 అంగన్వాడి సెంటర్లో, సమావేశం ఏర్పాటు చేసి సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, పోషణ ట్రాకర్ లబ్ధిదారుల మాడ్యూల్ పరిచయం చేయడం జరిగింది కౌమార బాలికలు మరియు సంరక్షకులతో సమావేశాలు ఏర్పాటు చేసి హ్యాండ్ అండ్ డెమోస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, తదుపరి గర్భవతులకు ,1000 రోజుల ప్రాముఖ్యత అనగా గర్భం దాల్చిన దగ్గర నుండి శిశువుకు రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు పోషణలోపానికి గురి కాకుండా తీసుకోవలసిన పోషకాహారము , హెల్త్ చెక్ అప్స్ ఐ ఎఫ్ ఏ, క్యాల్షియం, బరువు,బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాల ప్రాముఖ్యత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారం తల్లిపాలతో పాటు ప్రతినెల పిల్లల బరువు వారి యొక్క పోషణ స్థాయిని అంచనా వేయడం పై వివరించడం జరిగింది తదుపరి గర్భవతులకు సీమంతాలు చేయడం జరిగింది తదుపరి ర్యాలీ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎం. నర్మద, విజయలక్ష్మి, కల్పన, వజ్రమ్మ, గర్భవతులు తల్లులు మహిళలు కిషోర బాలికలు పాల్గొనడం జరిగింది



# కుటుంబ సమేతంగా... ప్రత్యేక పూజలు నిర్వహించిన జర్నలిస్ట్ శ్రీకాంత్

గట్టుపల్లి లో ప్రత్యేక పూజలు నిర్వహించిన... జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్
తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి.శ్రీకాంత్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం గట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో... సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కుటుంబ సమేతంగా... స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది జర్నలిస్టు చక్కెర శ్రీకాంత్ మాట్లాడుతూ.... అతి తొందరలోనే... తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న నేను... మహేశ్వరం కందుకూర్ బాలాపూర్ సరూర్నగర్. మండలాల్లో అతి త్వరలో కమిటీలు ఏనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు... ఇప్పటికే మహేశ్వరం కందుకూర్ బాలాపూర్. సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. సరూర్నగర్ కి సంబంధించి ఆసక్తి గలవారు ఎవరైనా ఉంటే ముందుకు వస్తే.. తెలంగాణ అసైన్డ్ భూమీ సమితి మండల అధ్యక్ష పదవి కమిటీ వేయడం జరుగుతుంది కాబట్టి తెలియపరచవలసిన కోరుతున్నాంశ్రీ ఆంజనేయం జైశ్రీరామ్ జై జై శ్రీరామ్





# కుంజ బోజ్జి కి సిపిఎం మండల కమిటీ ఘన నివాళి

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాచలం మాజీ శాసనసభ్యులు కుంజ బుజ్జి నాలుగో వర్ధంతి కామ్రేడ్ బిహెచ్ రామయ్య భవన్లో ఘన నివాళి అర్పించారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భద్రాచలం నియోజకవర్గం అడవి వెంకన్నగూడెంలో జన్మించిన కుంజ బోజ్జి పెద్ద బాలశిక్ష తో అక్షరాభ్యాసం చేసి తెలంగాణ సాయుధ పోరాట దళాలకు అండగా ఉంటూ క్రమంలో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై కమ్యూనిస్టు పోరాటాలతో ఆనాటి కాలంలో వెట్టి చాకిరి మేకల పుల్లరి వేతన దోపిడీ మహిళలకు లైంగిక దాడులు తునికాకు పోరాటాలు చేస్తూ భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యుడుగా 1985, 1989, 1994 సేవలందించి నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిచిందంటే దానికి మూల కారణం ఆ నాటి కుంజ బుజ్జి సేవలు మరువలేవని అధికార పార్టీ ఏది ఉన్న అక్కడికి శాసనసభ్యుడిగా గళం విప్పి సమస్య సాధించుకొని వచ్చే మొండి పట్టుదల ఆయన సొంతమని ఈ ప్రాంతంలో విద్యా వైద్యం రోడ్డు కరెంటు అన్నిటిలో ఏ సమస్య పైనైనా పోరాటం ద్వారా సాధించుకోవాలని లక్ష్యంతో ఆ ఆనాటి కాలంలో ఎన్నో అవరోధాలు వచ్చినా ప్రాణాలను లెక్కచేయకుండా కమ్యూనిస్టు పార్టీ కోసం ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసం ప్రజల కొరకు పాటుపడ్డ నీతి నిజాయితీ గల పోరాటయోధుడు అని సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకు వచ్చిన నేతా అనినిర్బంధాలను కూడా సైతం లెక్కచేయకుండా పోరాటాలు నిర్వహిస్తున్న క్రమంలో 1985 నవంబర్ నవంబర్ 5 ఐదున కమ్యూనిస్టు నాయకులైన బత్తుల భీష్మారావు వెంకటరెడ్డి ని కొంతమంది నరహంతకులు దారి కాపలా చేసి చంపిన వేటికి భయపడకుండా పోరాటాల నిర్వహిస్తూ తన చివరి శ్వాస వరకు ప్రతి ఉద్యమంలో ప్రతి సభలో ఆయనకు భాగస్వామ్యం అండగా ఉంటూ ఏజెన్సీ ముద్దుబిడ్డ కుంజ బోజ్జి అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కారం నరేష్. బి.నవీన్. బందెల చంటి. పొడుపుగంటి సమ్మక్క. పామారు బాలాజీ. వరదల వరలక్ష్మి. పాముల సాంబశివరావు. పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో సోనోవిజన్ షోరూం ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 12)సూర్యాపేట :

జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 72వ సోనోవిజన్ షోరూంను సోనోవిజన్ ఫౌండర్ అండ్ చైర్మన్ పొట్లూరి జనార్ధన మూర్తి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సోనోవిజన్ మేనేజింగ్ పార్టనర్ పి.భాస్కర మూర్తి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోనోవిజన్ షోరూం ప్రారంభం సందర్భంగా అన్ని కంపెనీల ఏసీలు, ఎయిర్ కూలర్స్, రిఫ్రిజిరేటర్స్, ఎల్ఈడి టీవీలు,మొబైల్స్, లాప్ టాప్స్, వాషింగ్ మిషన్స్,కిచెన్ అప్లయెన్సెస్ ను తక్కువ ధరలలో అందించనున్నట్లు తెలిపారు.జీరో ఫైనాన్స్ తో పాటు ఆకర్షణీయమైన క్యాష్ బ్యాక్ ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపారు.క్వాలిటీ గల ప్రొడక్ట్స్ ను అందరి కంటే తక్కువ ధరలలో ఉత్తమమైన క్యాష్ బ్యాక్ ఆఫర్లు తమ షోరూమ్ నందు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.నమ్మకమైన ఆఫ్టర్ సేల్స్ సర్వీస్ ను అందిస్తున్నామని అన్నారు.తమ షోరూంలో లభించే ఎలక్ట్రానిక్ వస్తు సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు,సోనో విజన్ షోరూం భవనం యజమాని ఆంగోతు సంధ్య భావ్ సింగ్, అన్ని ప్రముఖ కంపెనీల మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కవ్వగూడలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తిపూర్వక అన్నదాన కార్యక్రమం

. కుక్కల బాలు ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ
. హనుమంతుని అనుగ్రహంతో కవ్వగూడలో భక్తిశ్రద్ధల ఉత్సవం
. ఆంజనేయ ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు
సేవా సంకల్పంతో కవ్వగూడలో అన్నదానం %-% గ్రామస్తులంతా పాల్గొన్న సందర్భం
కవ్వగూడ, ఏప్రిల్ 12:ప్రజా గొంతుక



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కవ్వగూడ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కుక్కల బాలు ముదిరాజ్, స్వయంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక నాయకులు సహా అనేక మంది గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులందరికీ స్వచ్ఛమైన అన్నప్రసాదాన్ని వడ్డిస్తూ, హనుమంతుని కృప అందరికీ లభించాలని ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన కుక్కల బాలు ముదిరాజ్ గారు, "భక్తి మరియు సేవా కార్యక్రమాలు సమాజాన్ని ఒకతాటిపై నడిపించేందుకు దోహదపడతాయి. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతాం," అని తెలిపారు.ప్రతి ఒక్కరి సౌజన్యంతో కార్యక్రమం విజయవంతంగా పూర్తి కాగా, హనుమాన్ జయంతిని పురస్కరించుకుని జరిగిన ఈ సేవా కార్యక్రమం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంది.



# వెల్మకన్య లోఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు .

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మునుగోడు నియోజకవర్గం ఎల్మకన్నె గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్వామివారిని అభిషేకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ భక్తులు అన్న ప్రసాదం,ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆదిత్య పంతులు దేవాలయ కమిటీ సభ్యులు తలకోల గోపాల్ రెడ్డి ,రావుల ఎల్లప్ప ,చల్లమల్ల యాదగిరి రెడ్డి ,మద్ది కృష్ణారెడ్డి ,కంపేదుర్గయ్య, నీల ఆంజనేయులు ,మద్ది వెంకటరెడ్డి బద్దుల పరమేష్ ,దోటి మారయ్య ,ఆకారపు లింగస్వామి, ఆలయ అర్చకులతో పాటు గ్రామ ప్రజలందరూ కలిసి,హనుమాన్ ని ఊరేగించారు.

# ఎస్ఐ ని సన్మానించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 12 :




హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ విజయవంతం కావడంలో భాగస్వామ్యం వహించి సహకరించిన శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ ను అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి మెమెంటోను అందించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటీ అధ్యక్షులు గుర్రం రవీందర్, ఉపాధ్యక్షులు కుమ్మరి రాజయ్య, కార్యదర్శి మామిడి భాస్కర్, సహాయ కార్యదర్శిలు కుమ్మరి కుమార్,గుర్రం సుధాకర్, కోశాధికారి మామిడి రమేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి తిరుపతి,మరియు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మామిడి విజయ్, ఎంప్లాయిస్ కమిటీ మెంబర్ మామిడి శంకర్, తదితరులు పాల్గొన్నారు





# 27న చలో వరంగల్.... వాల్ పోస్టర్లు విడుదల చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

మొయినాబాద్ మండలం స్టార్ ఫంక్షన్ హాల్, సురంగల్ రోడ్ మొయినాబాద్ లో లిచేవెళ్ల నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీ6 కార్యకర్తల సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ రజకోత్సవ సభ వరంగల్ లో జరుగు సమావేశానికి సంబంధించి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తల దిశ నిర్దేశం చేశారు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- మండల స్థాయిల్లో మీటింగ్ లు ఏర్పాటు చేసుకొని వాలు పోస్టర్లు రిలీజ్ చేసి వాటిని అన్ని వార్త పేపర్లలో వచ్చేవిదంగా చెయ్యాలని అలాగే వాల్ రైటింగ్ రాయించాలని,జండాలు కండువాలు ?మెటీరియల్? అప్పచెప్పాలని చెప్పి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అనునిత్యం అక్టీవ్ గా ఉంటారని వారు కూడా సోషల్ మీడియాలలో ప్రచారం చేసి సభకు తలరి వచ్చే విదంగా చెయ్యాలన్నారు.. ఈనెల 27న జరగబో రజకోత్సవ సభకు చేవెళ్ల నియోజవర్గ నాయకులు కార్యకర్తలు బస్సుల్లో,కార్లలో భారీ ఎత్తున తరలి రావాలని సందేశం ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, అన్ని అనుబంధ సంస్థ నాయకులు మరియు ప్రింట్ మీడియా ఎలక్ట్రిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఐ ( ఎం )సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు బండ శ్రీశైలం.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ)



: చండూరు మండలం అంగడిపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ఆలస్యం మైతుందని రైతులు ఇబ్బందులు పడుతున్నారని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చండూరు మండల పరిధిలోని అంగడిపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులు సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెంటర్ కు ఇప్పటివరకు దాదాపు 46 మంది రైతులు నుండి 8000 క్వింటా లు వచ్చాయని ,గోనె సంచులు ఇంతవరకు రాలేదని ఆయన అన్నారు. ఇంకా ధాన్యం రావాల్సి ,ఉందని కొనుగోలు చేయడంలో అధికారులు ఆలస్యం చేస్తున్నారని దీని వలన కాంట వేసి సమయంలో రైతులకు నష్టం జరుగుతుందని ప్రభుత్వం కొంత గోనే సంచులు ఇవ్వాలని రైతులు కోరుతున్నారని ఆయన అన్నారు. తడిచిన ధాన్యాన్ని తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు దీంతో పాటు రైతులకు మతద్దర ఇచ్చి సన్న వడ్లకే కాకుండా దొడ్డు రకం వడ్లు కూడా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని గతంలో బోనస్ జామకాని రైతులకు బోనస్ ఇవ్వాలని అన్నారు .కొనుగోలు కేంద్రాలకు వచ్చి ధాన్యం అకాల వర్షాల వలన తడిసి రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన అన్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశాలు,ఉన్నందున రైతుల నుంచి ధాన్యం కొనుగోలు వేగవతం చేసి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద ఎకరానికి 30000 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఎండలు బాగా ఉన్నందున అక్కడికి వచ్చే రైతులు కు అమాలి కార్మికులు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు కూర్చోవడానికి టెంట్లు మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రీపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య ,ఈరటి వెంకటయ్య ,బల్లెం స్వామి, ఎఫ్ ,ఎ సి,ఎస్ ,సీఈఓ అమరేందర్ రెడ్డి వ్యవసాయ అధికారి భార్గవి సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్ర ముగింపుతో షాద్‌నగర్‌లో బీజేపీ కార్యకర్తలకు ఘన స్వాగతం

పాదయాత్ర మిత్రులకు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ సాకపోసి సత్కారం నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావడాన్ని పురస్కరించుకొని విజయయాత్ర తెలంగాణను కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి విముక్తి చేయాలన్న సంకల్పంతో పాదయాత్ర యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజా చైతన్య యాత్ర విజయవంతం అభివృద్ధే బీజేపీ మార్గం %-% ప్రశాంత్ ముదిరాజ్ స్పష్టం ప్రజల మద్దతుతో బీజేపీ ఉద్యమయాత్ర విజయవంతం కార్యకర్తల త్యాగమే పార్టీ బలమని ప్రశాంత్ ముదిరాజ్ ప్రశంస షాద్‌నగర్ పొలిమేర ఆలయంలో స్వాగతం %-% పాదయాత్రకు ముగింపు ఘనంగా మహబూబ్‌నగర్ పార్లమెంటుకు మహిళా ఎంపీ గర్వకారణం %-% ప్రజలతో పంచుకున్న ఆనందం

షాద్‌నగర్, ఏప్రిల్ 12(ప్రజా గొంతుక న్యూస్)

బీజేపీ షాద్‌నగర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8 నుండి 12వ తేదీ వరకు నిర్వహించిన చౌడమ్మగుట్ట నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. ఈ యాత్ర ప్రధానంగా నరేంద్ర మోదీ గారు మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ప్రజలతో పంచుకునే ఉద్దేశంతో, అలాగే మహబూబ్‌నగర్ నుండి మొట్టమొదటి మహిళా ఎంపీగా ఎన్నికైన సందర్భాన్ని ప్రజలతో ఆనందించేందుకు చేపట్టారు.తెలంగాణను కాంగ్రెస్ కబంధ హస్తాల నుండి విముక్తి చేయాలని యాదగిరి లక్ష్మీనరసింహ స్వామిని ప్రార్థిస్తూ ప్రారంభమైన ఈ పాదయాత్ర, రాష్ట్రవ్యాప్తంగా ప్రజా చైతన్యానికి నాంది పలికింది.పాదయాత్ర ముగింపు సందర్భంగా షాద్‌నగర్‌లోని పొలిమేర వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకున్న కార్యకర్తలకు బీజేపీ యువ నాయకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ స్వయంగా సాక పోసి, ఘనంగా స్వాగతం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-%"ఈ ఉద్యమ యాత్రలో ప్రతి అడుగు వెనకా, ప్రతి చెమట చుక్క వెనకా మీ త్యాగమే ఉంది. మీ సమర్పణే బీజేపీ బలమైంది. అభివృద్ధే మా మార్గం, ప్రజల సంక్షేమమే లక్ష్యం" అని స్పష్టం చేశారు.యాత్రలో పాల్గొన్న మిత్రులంతా ప్రజల పట్ల తమ నిబద్ధతను చాటారనీ, భవిష్యత్ పోరాటాల్లో వారు కీలక పాత్ర పోషిస్తారనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు.



# లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 12 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద 4 కోట్ల రూపాయల అంచనావ్యయంతో జరుగుతున్న నాల విస్తరణ పనులను, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జిహెచ్ఎంసి జనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద పనులు తుది దశలో ఉన్నాయని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన చేపట్టాలని,త్వరలో నే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని తెలిపారు. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.అదేవిధంగా శేరిలింగంపల్లి లో అనేక రోడ్లు, లింక్ రోడ్లు, ఫ్లై ఓవర్ లు, అండర్ పాస్ లు నిర్మించి ప్రజలకు సుఖవంతమైన ట్రాఫిక్ రహిత సమాజాం కోసం కృషి చేశామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం అని, నాల విస్తరణ పనులు చేపట్టడం వలన వర్షాలకు పెద్దగా ఇబ్బంది ఏమి కలగలేదు అని %ూాజ% చైర్మన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ ప్రసాద్ , డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎల్లమయ్య, సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, అంజాద్ పాషా, హమీద్, రాహుల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# గుండెబోయిన యాదయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో గుండెబోయిన యాదయ్యకు 60వేల రూ:లు ,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,గ్రామ శాఖ ముడిగ నరసింహ యాదవ్ ,మాజీ సర్పంచ్ చిట్యాల సబిత యాదగిరి రెడ్డి ,మాజీ ఎంపీటీసీ దాసరి మమతా గోపాల్ ,మాజీ ఎంపీపీ లపంగి వజ్రమ్మసాగర్ డీలర్, గోపిడి రవీందర్ రెడ్డి ,సత్య ,బొడ్డు యాదయ్య ,అయితే గోని వెంకటయ్య, ఆంజనేయులు ,మోర నరసింహ సత్తయ్య ఐతరాజు శీను, ఉడుతల యాదయ్య నెంబర్ ,ఎల్లయ్య ,బొడ్డుపల్లి సత్తయ్య ,శేఖర్ ,పూసల దశరథ ,భాస్కర్ రాములు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,గ్రామ పెద్దలు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆపదమపహర్తారం దాతారం సర్వసంపదాం

లోకాభిరామం శ్రీ రామం భూయో భూయో నామామ్యహమ్ హనుమాన్ జయంతి శోభాయాత్ర లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 12 కొండమల్లేపల్లి.

దేవరకొండ పట్టణం లో విశ్వహిందూ పరిషత్ మరియు భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నేడు దేవరకొండ పట్టణం లో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యా నాయక్ గారికి శాలువాతో సత్కరించారు అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి హనుమాన్ శోభాయాత్ర లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజనీపుత్రుడైన హనుమంతుడి ఆశీర్వాదంతో ప్రజలకు సకలశుభాలు కలగాలని ప్రార్థిస్తున్నాను రామ భక్తుడైన హనుమంతుడు మహా శక్తిమంతుడు సకలజనుల సంక్షేమం కోసం రాముడు చేసిన ధర్మయుద్ధంలో హనుమంతుడి పాత్ర ఎంతో కీలకం అని అన్నారు అలాంటి హనుమంతుడు మన అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు ఆయన వెంట పలువురు నాయకులూ ఉన్నారు

# హనుమాన్ శోభ యాత్రను ప్రారంభించిన రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 12 (ప్రజాగొంతుక) :

ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని,హనుమాన్ శోభయాత్రను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంఛార్జి రవికుమార్ యాదవ్.శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ లో శ్రీ హనుమాన్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హనుమాన్ జయంతి వేడుకలలో రవికుమార్ యాదవ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని శోభయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీరాముని పట్ల హనుమంతునికి ఉన్న అచంచలమైన భక్తి మనందరికీ ఆదర్శం,భక్తి ఉంటే ఎంతటి కష్టమైనా సులువుగా దాటగలమని ఆయన జీవితం మనకు నేర్పుతుంది. ఆయన ధైర్యం, సాహసం అసామాన్యం. ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా పోరాడే తత్వాన్ని మనం ఆయన నుండి నేర్చుకోవాలని సూచిస్తూ, ఈ హనుమాన్ జయంతి సందర్భంగా హనుమంతుని యొక్క ఈ గొప్ప గుణాలను మన జీవితంలో ఆచరించడానికి ప్రయత్నిద్దాం, నియోజకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, సీనియర్ నాయకులు చంద్రమోహన్, కిషోర్ ముదిరాజ్,కేశవులు,పుట్ట వినయ్ గౌడ్ , రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 12 (ప్రజాగొంతుక) :

హనుమాన్ జయంతి పర్వదినంను పురస్కరించుకుని హాఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వితరణలు చేశారు.ఈ సందర్భంగా %ూాజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముందుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఎక్కడ శ్రీరాముడు కొలువై ఉంటాడో, ఎక్కడ శ్రీరామ నామం వినిపిస్తుందో.. అక్కడ హనుమంతుడు ఉంటాడు. ఆయనను మించిన భక్తుడు లేడంటూ శ్రీ రామచంద్రుడు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న భాగ్యశాలి హనుమంతుడు అని %ూాజ% చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అక్తర్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బోయిన మహేష్ యాదవ్, రఘునాథ్, లక్ష్మణ్ గౌడ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలకు,కార్యదీక్షకు మరియు స్వామి భక్తికి మారుపేరు హనుమంతుడు : గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 12 (ప్రజాగొంతుక) :



హనుమాన్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండాలో గల శ్రీ శ్రీ వీరాంజనేయ దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలో డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రామదూత హనుమాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ అని అన్నారు.హనుమాన్ జయంతి, వానర దేవుడు మరియు శ్రీరాముని యొక్క అమిత భక్తుడైన హనుమంతుని జన్మ జ్ఞాపకార్థం జరుపుకుంటారని, చైత్రమాసంలో పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారని, హనుమంతుడిని ఆరాధించడం వల్ల మనకు దుష్టశక్తుల నుండి రక్షణ లభిస్తుందని చెడుపై విజయం సాధించడంలో సహాయ పడుతుందని అన్ని అన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రోజులలో ఈ పండుగను జరుపుకుంటారని వారు తెలిపారు.ఆ హనుమంతుడి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు.అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరామ్, రమేష్, మధు,గోపనపల్లి తండా గ్రామస్థులు, దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సీఎం సహాయ నిది పేదలకు వరం

మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ముజాహిద్పూర్ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్, (సీఎం రిలీఫ్ ఫండ్) దాదాపు మూడు లక్షల రూపాయలు రాంరెడ్డి పల్లి, ముజాహీద్ పూర్,దాస్య నాయక్ తండా,పటేల్ చెరువు తండా గ్రామాలలో లబ్ధిదారులకు చెక్కులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ దేశ్ముఖ్ చంద్ర భూపాల్ రావు,జిల్లా జనరల్ సెక్రెటరీ, అడ్వకేట్ నర్సింలు,మార్కెట్ కమిటీ డైరెక్టర్,తుక్య నాయక్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని కృష్ణయ్య,ఈడిగి లక్ష్మయ్య,గుండా బాలకృష్ణ,జిల్లెల్ల చంద్రయ్య,ఎండి మోహిన్,రవి నాయక్,కారో బోర్ యాదయ్య, గ్రామ అధ్యక్షులు ఎండి షర్ఫుద్దీన్, సోషల్ మీడియా కన్వీనర్ భీంభాస్కర్,లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# హనుమంతుని వలె హిందూవులు అంతా ఏకమై ధర్మరక్షణ కోసం పనిచేయాలి - శ్రీ శ్రీ శ్రీ శ్రీకాంతేంద్ర స్వామి .

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 12 ఏప్రిల్ 2025.

విశ్వహిందూ పరిషత్- బజరంగ్దళ్ నర్సంపేట ప్రఖండ ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర ఘనంగా శనివారం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో శ్రీ మత్ జగద్గురు శ్రీశ్రీశ్రీ శ్రీకాంతేంద్ర స్వామీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ, ఈ దేశంలో హిందూ ధర్మాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్క యువకుడు కంకణబద్ధుడై హనుమంతుడి వలె పనిచేయాలని వారు సూచించారు. హనుమంతుడు ధర్మం కోసం పనిచేసి, యువత కు స్పూర్తిగా నిలిచి, ప్రతీ ఒక్కరు హైందవ ధర్మ రక్షణ కోసం పని చేయాలన్నారు. హనుమంతుడు ధైర్య సాహసాలకు ప్రతీక అని, హనుమంతుడు, రామ లక్ష్మణులు ప్రతినిత్యం హైందవ ధర్మ సంస్థాపన కోసం పనిచేశారని, ధర్మం కోసం హనుమంతుని వలె సమయం వస్తే ధర్మం కోసం లంకను తగలబెట్టడానికి కూడా వెనకడుగు వేయలేదని, హనుమంతుడు లంకను సైతం తగలబెట్టిన సందర్భాన్ని మనం స్పూర్తిగా తీసుకొని హైందవ ధర్మానికి కష్టం వస్తే అదే విధంగా హిందూ యువతీ,యువకులు కొట్లాడాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రతీ ఇంటిలోని సభ్యులు భగవద్గీతను తప్పకుండా చదవాలని సూచించారు. ప్రతి ఇంట్లోని హిందూ యువతీ యువకులు విశ్వహిందూ పరిషత్ బహిరంగల్ వంటి హిందూ సంఘాలలో చేరి ధర్మరక్షణకై పాటుపడాలని స్వామివారు సెలవిచ్చారు .ఈ కార్యక్రమంలో సుమారుగా 1000 మందికి పైగా భక్తులు పాల్గొనారని విశ్వహిందూ పరిషత్ నర్సంపేట ప్రఖండ కార్యదర్శి వేల్పుల శ్రీధర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో పరిషత్ నర్సంపేట ప్రఖండ అధ్యక్షులు చొల్లేటి జగదీష్, నర్సంపేట ఆర్ఎస్ఎస్ సంఘచాలకులు మోతే సమ్మిరెడ్డి,విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి, ప్రఖండ కార్యదర్శి వేల్పుల శ్రీధర్,బజరంగ్దళ్ నర్సంపేట కన్వీనర్ శోభన్, విశ్వహిందూ పరిషత్ నర్సంపేట ప్రఖండ ఉపాధ్యక్షులు రవీందర్ శర్మ, విభూది శివ కుమార్,భాషబోయిన వెంకటేష్, గజ్జల దేవేందర్, చరణ్, వీరన్న, క్రాంతి కుమార్, రాజేందర్, రాజు, భీమ్ రాజ్, హరీష్, కుమార్, ముస్కూ రాజేందర్, అరవింద్, శ్రీకాంత్, సుదర్శన్,గణేష్ అలాగే వివిధ హిందూ సంఘాల బాధ్యులు మరియు ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.











# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి ఏరుకొండ రాము.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 12 కొండమల్లేపల్లి.

బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణం లో సోమవారం నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ , కెఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ రోడ్డులోని ఎస్వీ కాంప్లెక్స్ లో ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు సోమవారం 14-4- 2025 రోజున ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాణాపాయ స్థితిలో రక్తం చాలా విలువైందని సరైన సమయంలో రక్తం దొరకక ప్రాణాలు కోల్పోయిన ఎంతో మంది ఉన్నారని అన్నారు. కొండమల్లేపల్లి మండల యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఏఎస్పీ మౌనిక గారు, కొండమల్లేపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి గారు,దేవరకొండ ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ రవి ప్రకాష్ గారు పాల్గొంటారని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసేవారు తమ పేరును నమోదు చేసుకోవాల్సిందిగా పేర్కొన్నరు.

ఏరుకొండ రాము 9440480925
ఐతపాక సుమన్ 9705865871
కూన భానుచందర్ 8801505050
దండు రవికుమార్ 9160028700

# కన్నుల పండువగా వాడవాడల్లో ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు.

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 12 (ప్రజాగొంతుక) :



బలమూ, ధైర్యమూ,పరాక్రమానికి మారుపేరు హనుమాన్,హనుమన్ జన్మోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు. అంజనీపుత్రుడైన హనుమంతుడి ఆశీర్వాదంతో ప్రజలకు సకల శుభాలు కలగాలని ప్రార్థిస్తున్నానని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హనుమాన్ జన్మోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో బాపు నగర్, తరానగర్, గంగారాం హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే శోభయాత్రలో భాగంగా హుడా కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని శోభాయాత్రగా వచ్చే భక్తులకు ఘన స్వాగతం పలికి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు హనుమాన్ జన్మోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అంతకు ముందు నియోజకవర్గం పరిధిలోని అనేక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శక్తికి విశ్వరూపం, రామభక్తికి ప్రతిరూపం ఆంజనేయుడిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ భక్తుడైన హనుమంతుడు మహా శక్తిమంతుడని, సకల జనుల సంక్షేమం కోసం రాముడు చేసిన ధర్మయుద్ధంలో హనుమంతుడి పాత్ర ఎంతో కీలకం అని, అలాంటి హనుమ మన జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు మరొక్క మారు హనుమాన్ జన్మోత్సవ శుభాకాంక్షలు. బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ అని అన్నారు. ఆ హనుమంతుడి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు, రామభక్తుడు, వాయునందనుడు, పవనసుతుడు అయిన ఆంజనేయుడి అనుగ్రహం, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని..హనుమంతుడి దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.

# చికిత్స పొందుతూ ఒకరు మృతి...

ప్రజాగొంతుక (పాపన్నపేట ఏప్రిల్ 12)



చికిత్స పొందుతూ ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చీకోడ్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు...గ్రామానికి చెందిన గడ్డం పెంటారెడ్డి(72) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు.రోజు మాదిరిగానే ఈ నెల 3న ఇంట్లో మంచంపై నిద్రించాడు.అర్ధరాత్రి సమయంలో మంచంపై నుండి కింద పడడంతో తలకి గాయమైంది.కుటుంబీకులు గమనించి స్థానికంగా వైద్యం చేయించారు.ఈ నెల 11న చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి అక్కడి నుండి గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.మృతుడి భార్య భారతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# చందానగర్ సిఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సుంకరి విజయ్...

శుభాకాంక్షలు తెలిపిన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 12 (ప్రజాగొంతుక) : చందానగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా నూతనంగా నియమితులైన సుంకరి విజయ్ ను భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చందానగర్ లోని పలు సమస్యలు, పరిస్థితులపై ఇరువురు చర్చించారు. నేరాలు అదుపు చేసేలా తన వంతు కృషి చేయాలని సూచించారు. చందానగర్ ప్రాంతం కీలకమైనదని, వ్యాపారస్తులతో పాటు సామాన్య ప్రజలు నివసిస్తున్నారని వెల్లడించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ కర్తవ్యాన్ని కొనసాగించాలని వెల్లడించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సుంకరి విజయ్ కు ఎప్పుడు తాము అండగా ఉంటామని రవీందర్ యాదవ్ తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం దక్కేలా చూడాల్సిన గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారికి భరోసాను ఇస్తూ అండగా నిలవాలని స్పష్టం చేశారు.

# ధ్వజస్తంభం, విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న...

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని శ్రీ కొండేటి ఆంజనేయస్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం,ధ్వజస్తంభం,నవగ్రహ, వినాయక, లింగ ప్రతిష్ఠ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం నిర్వాహక కమిటీ సభ్యులు అతిధులను సన్మానించారు.



# నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లు పరిశీలన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమ సభ స్థలాన్ని పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు. ఈ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేయబోయే నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి,టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, షాదిఖానా చైర్మన్ ఎండి కరీమ్ మునుగోడు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రామ్ రెడ్డి,మోగుధాల రమేష్ గౌడ్, పాక చిరంజీవి, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, పాశం సంజయ్ బాబు, చింతల సాయిలు, ఎండి ఏజాస్ , కొండూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వచ్చే ప్రజలకు సభా స్థలికి చేరుకోవడానికి పలు మార్గాల ఎంపిక లో నిమగ్నమైన మాజీ ఎమ్మెల్యే శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 12 ఏప్రిల్ 2025.









బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వరంగల్, ఖమ్మం, మహా బూబ్ నగర్ నుండి వచ్చే ప్రజలకు సభా స్థలికి చేరుకోవడానికి ఇబ్బందులు కలగకుండా పలు మార్గాలను ఎంపిక చేయడంలో నిమగ్నమైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్లు కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, నాగుర్ల వేంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## సురేష్ దారుణ హత్యను ఖండించిన ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మణికంఠ కలర్ ల్యాబ్ ఓనర్ గద్దపాటి సురేష్ దారుణ హత్యను ఖండించిన చౌటుప్పల్ మండలం ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్. మంచి మనసులగల వ్యక్తి దారుణం హత్యకు గురి కావడం చౌటుప్పల్ మండల ఫోటోగ్రాఫర్లను ఎంతో కలిసివేసింది. ఎక్కడ ఏ ఫోటోగ్రాఫర్ కు ఆపద వచ్చిన సహాయం చేస్తున్న మంచి మనసు గల వ్యక్తి గద్దపాటి సురేష్ ని దుండగులు దారుణ హత్య చేయడాన్ని ఖండిస్తూ, చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఫోటోగ్రాఫర్స్ , అదేవిధంగా నిష్పక్షపాతంగా విచారణ చేసి, సురేష్ కుటుంబానికి న్యాయం చేయాలని నల్లగొండ పోలీసులను కోరుతున్నామని తెలిపిన చౌటుప్పల్ ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు.

## గద్దర్ అవార్డుకు దామెర విజయ్ కుమార్ ఎంపిక

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ అనుబంధ సంస్థ జి సి ఎస్ ఫౌండేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ శ్రీనివాస రాజు ఉగాది ప్రతిష్టాత్మక గద్దర్ పురస్కారం 2025 సంవత్సరానికి గాను ప్రజా కళాకారుడు సామాజిక ఉద్యమ నేత దామెర విజయ్ కుమార్ ను ఎంపిక చేసినందుకు వారికి వారి సంస్థ కు కళాభివందనాలు తెలిపిన దామెర విజయ్ కుమార్ అలియాస్ దామెర కృష్ణ ప్రస్తుతం హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో ఒక సాధారణ దళిత కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి కడు పేదరికాన్ని అనుభవించి కూలీ నాలి చేసుకుంటూ.. ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ కళా రంగం మీద ఉన్న మక్కువతో తాను అనుభవించిన పేదరికాన్ని దోపిడీ పీడనను మరెవరు అనుభవించకూడదు అనే ఉద్దేశంతో కమ్యూనిస్టు భావజాలం వైపు అడుగులు వేసి అప్పుడు ఉన్నటువంటి దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా పాటల ద్వారా వీధి నాటికల ద్వారా ప్రదర్శనలిస్తు ప్రజలను చైతన్య పరుస్తూ.. మరోవైపు తన కుటుంబ అవసరాల నిమిత్తం వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో హమాలిగా పని చేస్తూ.. తాను చదువుకున్న చదువు కూడు పెట్టకపోయినా తన రెక్కలనే నమ్ముకుని కుటుంబాన్ని పోషిస్తూ.. తన గాత్రం ద్వారా సామాజిక రుగ్మతలపైన రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పైన సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులకు చెందాల్సిన హక్కుల పైన మహిళలకు జరుగుతున్న అన్యాయాల పైన విద్యారంగ సమస్యల పైన ప్రతి సమస్యను తన సమస్యగా మలుచుకొని తోటి కళాకారులను కూడగట్టుకుని ఎన్నో పోరాటాలు మరెన్నో ఉద్యమాలు చేసిన ఘనత దామెర విజయ్ కుమార్ ఆలియాస్ కృష్ణ ది మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు ఇచ్చి ఎన్నో కేసులను ఎదుర్కొని తన కళ్ళ ముందు ఎన్నో బలిదానాలు జరిగిన మొక్క వోని ధైర్యంతో ప్రజలను చైతన్యపరిచి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా ఉద్యమించడం జరిగింది. ఈ ప్రయాణంలో ఎన్నో అవార్డులు సన్మానాలు ప్రశంసలు పొందినప్పటికీ ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం దోపిడీ పీడన లేని సమ సమాజం కోసం ప్రజా కళలను నమ్ముకొని కమ్యూనిస్టుగా తన జీవితాన్ని కొనసాగిస్తూ.. ఎంతోమంది కి ఆదర్శంగా నిలుస్తూ.. ప్రజానాట్యమండలి ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. 2025 ఉగాది పురస్కారాన్ని 13-4- 2025 రోజున రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని రవీంద్రభారతి లో శ్రీ విశ్వా వసునామ ఉగాది పురస్కారానికి నన్ను ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ కు మరియు ప్రతి సందర్భంలో నాకు సహాయ సహకారాలు అందించిన తన తోటి హమాలి కార్మికులకు, మిత్రులకు తన తోటి కళాకారులకు, హృదయపూర్వక కళాభివందనాలు తెలిపారు.

## ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయండి

రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




గత నెల 23 న ప్రారంభమైన తెలంగాణలో ఉద్యమకారుల చైతన్య యాత్ర ఆదివారం రోజు హైదరాబాదు నుండి బయలుదేరి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మీదుగా నల్లగొండ జిల్లా చిట్యాల సూర్యాపేట కొత్తగూడెం భద్రాచలం మీదుగా సాగుతుందని ఈ చైతన్య యాత్రకు తెలంగాణలో ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమ కళాకారులను ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడక ముందు తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో చేర్చిన పథకాలన్నీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరం అయినది కానీ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో చేర్చిన పథకాలు అమలు చేయలేదని ఈ మేనిఫెస్టోలో చేర్చే పథకాలని జూన్ 2 తేదీ వరకు అమలు పరిచే విధంగా ప్రభుత్వాన్ని చైతన్య యాత్ర ద్వారా తెలంగాణ ఉద్యమకారులు కోరుతున్నారు. తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు అభిమానుల చైతన్య యాత్ర లో తమ వంతు బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## హనుమాన్ విజయోత్సవ ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

శ్రీ పెరమాండ్ల ఆంజనేయస్వామి దేవస్థానం చౌటుప్పల్ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరుగుతున్నది ఈ కమిటీలో అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు సెక్రెటరీ పోలో శ్రీనివాసచారి దేవి కేబుల్ కోశాధికారి పోలో శ్రీనివాసచారి సూర్య గ్రాఫిక్ పోలోజు శ్రీధర్ బాబు దీపరాజు కమిటీ సభ్యులు గోష్క బిక్షపతి రామదాసు వీరేశం ముత్యాల సత్తిరెడ్డి రవి శివ%ఱ% ముత్యాల భూపాల్ రెడ్డి ఊడుగు వెంకటేశం గోష్క పురుషోత్తం బడుగు కృష్ణ బడుగు బాలరాజు గంజి మార్ కొండయ్య పూర్తిగా బాగున్నారు చెయ్ బడుగు జయప్రకాష్ గోశిక నరసింహ పోలోజు రాజు చారి పోలోజు శ్రీలత వనం మమత ఉప్పు సరిత

## సాయిబాబా ఆలయంలో వార్షికోత్సవం

ప్రజా గొంతుక,/మల్యాల



మల్యాల కేంద్రం తూర్పువాడలోని సాయిబాబా ఆలయంలో శనివారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సాయిబాబాను దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించనున్నట్లు నిర్వాహకులు సంగ మహేశ్, ముదాం తిరుపతి తెలిపారు.

## గౌతమ నగర్ వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు అందరికీ ఆహ్వానం

మేడిపల్లి మండలం 12 ఏప్రిల్ 2025 న్యూస్ టుడే (ప్రజా గొంతుక ప్రతినిధి)



బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని 13 డివిజన్లోనిగౌతమ్ నగర్ కాలనీ సభ్యులకు ,మాజీ కమిటీసభ్యులకు, యువకులకు, మహిళలకు ,రాజకీయ నాయకులకు, కమిటీ సభ్యులకు, ఓపెన్ ప్లాట్ ఓనర్లకు ,ఇంటి యజమానులకు ,పుర ప్రముఖులకుఅందరికీ తెలియజేయునది 14/04/2025. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మన గౌతమ్ నగర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ జయంతి ఘనంగాఉత్సవాలు జరుగుచున్నవి. ఈ సందర్భంగా గౌతమి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భూపతి సారయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు. కాలనీవాసులందరూ ఉదయం 9:00 అందరూ విగ్రహం దగ్గరికి విచ్చేసి ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని విజయవంతం చేయగలరని కోరుచున్నాను ...ఆహ్వానించువారు గౌతమి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది.

## ఆంజనేయస్వామి విజయోత్సవ ఊరేగింపు ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో పాటిమీద ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి విజయోత్సవ ఊరేగింపు ర్యాలీ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు పూజ అనంతరము ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని మున్సిపాలిటీ పరిధిలో విజయోత్సవ ర్యాలీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి వాటి మీద ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంద గళ్ళ నాగరాజ్ గౌడ్ కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్ మరియు బత్తుల విప్లవ గౌడ్ ముగుదాల రమేష్ గౌడ్ రామాలయం కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి ఊరు మల్లేష్ గౌడ్ ప్రస్తుతం గంగారాములు కంచరకుంట రామ్ రెడ్డి పాశం సంజయ్ బాబు రామ్ శెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు





## కన్నుల పండుగగా వీర హనుమాన్ జయంతి,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు ఏప్రిల్ 12,

హనుమాన్ జయంతి సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని పలు దేవాలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో మరియు విజయయాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్. మాదిరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ హనుమాన్ వానర దేవుడు మరియు శ్రీరాముని యొక్క అమిత భక్తుడైన హనుమంతుని జన్మ జ్ఞాపకార్థం జరుపుకుంటారని, క్షేత్రమాసంలో పౌర్ణమి రోజున ఈ పండుగ జరుపుకుంటారని, హనుమంతుడిని ఆరాధించడం వల్ల మనకు దుష్టశక్తుల నుండి రక్షణ లభిస్తుందని, మరియు చెడుపై విజయం సాధించడంలో సహాయపడుతుందని,అన్నారు దేశవ్యాప్తంగా వివిధ రోజుల్లో ఈ పండుగ జరుపుకుంటారని వారు తెలిపారు,ఆ హనుమంతుడు దయతో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన కోరారు హనుమాన్ జయంతిని పురస్కరించుకుని, పటాన్‌చెరు పట్టణ పరిధిలోని వివిధ హనుమాన్ ఆలయాలను సందర్శించి, భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ , అనంతరం విశ్వ హిందూ పరిషత్ మరియు భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయయాత్రలో సాదరంగా ఆహ్వానించి రవిశంకర్ సీనియర్ బిజెపి కార్యకర్త రవిశంకర్ ఆయనకు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో పలువురు బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు,

# కన్నుల పండుగగా సాగిన ఉత్తమ జర్నలిస్టు అవార్డులు

**ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



నేను జర్నలిస్టుగా పనిచేశా! సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ బహుముఖ ప్రజ్ఞాశాలి" విభాగంలో షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషాకు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు జర్నలిస్ట్ కెపికి అవార్డుతో పాటు నగదు పురస్కారం జర్నలిస్టులకు భాషపై పట్టు ముఖ్యం ఇతరులకు నష్టం కలిగించే వార్తలను సరిచూసుకోవాలి జర్నలిస్టు సంఘాలు ఎక్కువయ్యాయి - విలువలు తగ్గాయిఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై ఆవేదన విషయ పరిజ్ఞానం లేకుండా వార్తలను ప్రసారం చేయొద్దునేను ఒకప్పుడు జర్నలిస్టునే.. మీడియా రంగం గురించి నాకు అనుభవం ఉంది.. మీడియా రంగంలో ఉన్న ఇబ్బందులు ఇతర అంశాల పట్ల అవగాహన ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ కేంద్రంలో గల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024- 25 సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సుమారు వందమంది జర్నలిస్టులకు 34 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు ఉగాది అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు వార్త దినపత్రిక పాత్రికేయులు ఎండి ఖాజాపాషా (కేపీ)కు బహుముఖ ప్రజ్ఞాశాలి విభాగంలో 2024-2025వ సంవత్సరానికి గాను ఉగాది ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ చేతులో మీదుగా అందుకున్నారు. శాలువాతో సత్కరించి మెమొంటోతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ మాట్లాడుతూ.. 1980 దశకంలో తను విజయవాడలో తన డిగ్రీ చదువు పూర్తి చేసుకున్నాక పాత్రికేయునిగా పనిచేశానని గుర్తు చేశారు. ఆరోజుల్లో ఓ పదిమంది పాత్రికేయులు మాత్రమే ఉండేవారని, జర్నలిస్టులు కొంత ఆత్మ విమర్శ చేసుకోవాలని, తను నిర్మొహమాటంగా కొన్ని విషయాలను చెబుతానని ఎన్వి రమణ పేర్కొన్నారు. ఇప్పటి పరిస్థితుల్లో లెక్కపెట్టలేనంతమంది జర్నలిస్టులు అయ్యారని అన్నారు. అప్పుడు ఎలక్ట్రానిక్ మీడియా లేదని ఇప్పుడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ అదే విధంగా సోషల్ మీడియా ఉన్నాయని పేర్కొన్నారు. జర్నలిస్టులు తక్కువగా ఉన్న సమయంలోనే మీడియా రంగానికి ఎక్కువగా గౌరవం ఉండేదని పేర్కొన్నారు. నేడు ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా రావడంతో వాస్తవాలు తెలుసుకోకుండానే వార్తలు బ్రేకింగ్ న్యూస్ ప్రసారం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు తెలుగు భాష పై పట్టు ప్రధానమని అన్నారు. ప్రస్తుత తరుణంలో జర్నలిజం అనేక విమర్శలు ఎదుర్కొంటుందని వాటిని అధిగమించాలని గుర్తు చేశారు. జర్నలిజం విలువలు తగ్గడానికి కారణం అందరిని అన్నారు. జర్నలిస్టుల మధ్య ఐక్యత లేకపోవడం సంఘాలు పెరగడం వీటికి దారితీస్తుందని తన అభిప్రాయాన్ని ఖరాఖండిగా చెప్పారు. అందరూ ఏకతటిపైకి వచ్చి ఒక సంఘాన్ని పెట్టుకొని అందరికీ బాధ్యతగా గుర్తింపు కార్డులు జారీ చేసి సమస్యలపై ముక్తకంఠంతో పోరాడితే సాధించలేనిది అంటూ ఏమీ లేదని ఎన్వి రమణ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. వార్తలు ఎవరిపైన అయిన రాసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమ వార్తల వల్ల ఇతరులకు నష్టం జరుగుతుంది అంటే వారి వివరణ తీసుకోవచ్చని చెప్పారు. ఎవరినైనా ఇంటర్వ్యూ చేసినా, ఇతర విషయాలు రాసినా పూర్తి విషయ పరిజ్ఞానం జర్నలిస్టుకు ఉండాలని సూచించారు. ఉగాది పురస్కారాలను ఉత్తమ జర్నలిస్టులకు అందజేసినందుకు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడవరపు రంగనాయకులను తదితర కమిటీని అభినందించారు. ఉత్తమ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉంది - షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ జర్నలిస్టులుగా ఎంపికైన వేళ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ చేతులమీదుగా బహుముఖ ప్రజ్ఞాశాలి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును తీసుకోవడం గర్వకారణంగా ఉందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) అన్నారు. న్యాయమూర్తి ఎన్వి రమణ చెప్పిన అనేక విషయాలు ఎంతో గొప్పగా ఉన్నాయని, ఆయన సూచనలు మీడియా రంగానికి అవి ఎంతో మేలు చేసే అంశాలని అన్నారు. ప్రస్తుత తరుణంలో మీడియా రంగం విలువలను ఎంతో చక్కగా ఉదహరించారని పేర్కొన్నారు. ఒక జర్నలిస్టుగా జీవితాన్ని ప్రారంభించి ఆ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించిన ఎన్వి రమణ మీడియాకు ఒక రోల్ మోడల్ అని అన్నారు. ఈ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందని కె.పి పేర్కొన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అవార్డు రాకతో ఆత్మీయ మిత్రుల సన్మానం ఉత్తమ జర్నలిస్టు ఉగాది పురస్కారం అందుకున్న జర్నలిస్ట్ కేపీని షాద్ నగర్ మిత్ర బృందం విజయవాడలో ఘనంగా సత్కరించింది. మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ సాయి రెడ్డి, మాజీ జర్నలిస్ట్ అక్రమ్, కొత్తపేట ఉస్మాన్, పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, మధు తదితరులు పూల బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు తీసుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.

# టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభకు లక్షలాదిగా తరలిరండి...
## ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం 12 ఏప్రిల్ 2025




న్యూస్ టుడే ఉప్పల్ టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీ వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సన్నాకసమావేశం నేపథ్యంతో ఈరోజు ఉప్పల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ సన్నగా సమావేశం మల్లాపూర్ వివిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి కండెన్స్టెడ్ ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈనెల 27న వరంగల్లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు .ఈ సందర్భంగా చిలకనగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాస శేఖర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు ఏర్పాటు అంశం గురించి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారితో చర్చించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఇంకా శ్యామ్, అవినాష్ యాదవ్ ,నబి ,రాజు ,గణేష్ ,బన్నీ తదితరులు పాల్గొనడం జరిగిందిన్యూస్ టుడే ఉప్పల్ టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీ వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సన్నాకసమావేశం నేపథ్యంతో ఈరోజు ఉప్పల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ సన్నగా సమావేశం మల్లాపూర్ వివిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి కండెన్స్టెడ్ ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈనెల 27న వరంగల్లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు .ఈ సందర్భంగా చిలకనగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాస శేఖర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు ఏర్పాటు అంశం గురించి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారితో చర్చించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఇంకా శ్యామ్, అవినాష్ యాదవ్ ,నబి ,రాజు ,గణేష్ ,బన్నీ తదితరులు పాల్గొనడం జరిగింది

# తానిపర్తి కాంతారావు కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ మాజీ శాసనసభ్యులు చౌడ వెంకటరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో తానిపర్తి కాంతారావు అనారోగ్యంతో మృతిచెందగా వారి శనివారం కుటుంబాన్ని పరామర్శించారు సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ చౌడ వెంకటరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తానిపర్తి కాంతారావు ఆనాడు తొలితరం కమ్యూనిస్టు నాయకుడిగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ఐఐటిసి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి మేకల దాస్ , గ్రామ మాజీ సర్పంచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# కృష్ణ కాలనీలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటూ చేయడం జరిగింది

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట) ప్రతినిధి రాజు యాదవ్



జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీలో శనివారం,గుల్లి రమ-రాములు, మారేపల్లి లక్ష్మీ -దేవేందర్ల సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల అజయ్ గౌడ్, 27వ వార్డు అధ్యక్షుడు దొడ్డే నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైస మహేందర్లు మాట్లాడుతూ.. బాలవికాస ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమంలో భాగంగా బాటసారుల, యొక్క దాహార్తి తీర్చేందుకు, బాలవికాస సంస్థ మహిళలు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఇలాంటి సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకొని, ఈ వేసవిలో పట్టణంలో, వాడవాడకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్ కే సుమలత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లక్ష్మీ సీడ్స్ వారి 'లక్ష్మీ-సిక్క' హైబ్రిడ్ మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన

## క్షేత్ర ప్రదర్శన లో పాల్గొన్న కంపనీ మేనేజర్ గంగా రెడ్డి



ప్రజాగొంతుక న్యూస్/రాజన్న సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రములోని ముస్కానిపేట గ్రామానికీ చెందిన రైతు గుర్రం రవీందర్ రెడ్డి లక్ష్మీ సీడ్స్ వారు నూతనంగా ఉత్పత్తి చేసి,రైతులకు అందచేసినటువంటి లక్ష్మీ-సిక్క అనే సంకరజాతి మొక్కజొన్న విత్తనాణ్ణి తన 6 ఆరు ఎకరాల పొలంలో యాసంగి(రబీ) పంటగా నాటుకోవటం జరిగింది. ఈ మొక్కజొన్న విత్తనాల గురించి కంపనీ మేనేజర్ గంగా రెడ్డి మాట్లాడుతూ,ఈ లక్ష్మీ-సిక్క విత్తనాలు నాటుకుంటే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఈ రకంలో ప్రతీ మొక్కజొన్న కండెకి 16 నుండి 18 వరుసలు కలిగిఉండి,అధిక బరువుతో కూడిన మంచి ముదురు నారింజ రంగు గింజలు,అధిక రోగనిరోధక శక్తి వుండడంవలన రైతులకు పురుగుమందు పిచికారీ ఖర్చు చాలా తక్కువ తద్వార అధిక దిగుబడి మంచి మార్కెట్ ధర ఇలాంటివిశిష్ట లక్షణాలను వివరించారు. ఈ క్షేత్రస్థాయి ప్రదర్శనలో బెజ్జంకి,ఇల్లంతకుంట మరియు సిరిసిల్ల మార్కెట్లకు చెందిన విత్తనడీలర్లు అలాగే చుట్టు పక్కల 5 గ్రామాల రైతులు సుమారు 250 మందికి పైగా హాజరుకావడం జరిగింది.

# కొనుగోలు కేంద్రంలోనే ధాన్యముకు మద్దతు ధర

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం , కొన్నే గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న,జిల్లా సహకార అధికారి రాజిరెడ్డి సంతోష్ ,పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్, పేద ప్రజలకు రేషన్ సన్నబియ్యం ,ఉచిత కరెంటు బిల్లు, సబ్సిడీ గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇది పేద ప్రజల సంక్షేమ ప్రజాపాలన ప్రభుత్వం అని అన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ సీఈఓ కాశ బాలస్వామి, కొన్నే కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తి సిద్ధిరాములు ,వంచ వెంకట్ రెడ్డి,అంబాల ఆగయ్య ,పిట్టల ఇస్తారి, కొంక కనకయ్య, , రైతులు, హమాలీలు , పాల్గొన్నారు.

## లెంకలపల్లి లో ఘనంగా హనుమాన్ జయంతి.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం లంకలపల్లి శ్రీ వర్ధం ద అంజనేయస్వామివారికి,అభిషేకం సింధూరం ,హనుమాన్ వానర దేవుడు మరియు శ్రీరాముని యొక్క అమిత భక్తుడైన హనుమంతుని జన్మ జ్ఞాపకార్థం ఈరోజు పండుగ జరుపుకుంటారని ,క్షేత్రమాసంలో పౌర్ణమి రోజున ఈ పండుగ జరుపుకుంటారని అనుమంతుడిని ఆరాధించడం వల్ల మనకు దుష్టశక్తుల నుండి రక్షణ లభిస్తుందని చెడుపై విజయం సాధించడంలో సహాయపడుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రోజుల్లో ఈ పండుగ జరుపుకుంటారని అర్చకులు కమిటీ సభ్యులు హనుమంతుడు దయతో ప్రజలందరూ సుఖసంతోషాల తో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు,కమిటీ సభ్యులు ,సుబ్బయ్య ,డాక్టర్ యాదగిరి , అయిత గోనియాదయ్య, పగిళ్ల అశోక్, చాపల వెంకటేశం, శ్రీకాంత్ దాసరి వెంకటయ్య ,కరెంటు వెంకటరెడ్డి,జి.గోపి ,పగిళ్ల హరి, గ్రామ పెద్దలు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గావ్ బస్తీ చలో అభియాన్ కార్యక్రమం లో బాగంగా బైక్ ర్యాలి



ప్రజా గొంతుక /మల్యాల మల్యాల మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ కొల్లూరు గంగాధర్ జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు.మరియు బిజెపి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వద్దకు వెళ్లి వాళ్లను కలవడం జరిగింది. బిజెపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించడం జరిగింది. రాబోవు స్థానిక సంస్థల్లో బిజెపి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం. సాయికుమార్. నులుగొండ సురేష్. కొక్కెర మల్లేష్ యాదవ్. నేరెళ్ల శ్రవణ్. కేల్లేటి రమేష్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. బోట్ల ప్రసాద్. పొనుగంటి గౌతం. జనగం రాములు. గుండేటి గంగారం. ముత్యాల మధు. నీలం రవి. చిన్న మల్లేశం. హరీష్. కోన శ్రీనివాస్. సంతోష్. నాగరాజ్. పర మేష్. తిరుపతి.రాజ్ కుమార్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



## రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని తమ్మడపల్లి గ్రామంలో ర్యాలీ

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన బాధ్యత అని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు.జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం తమ్మడపల్లి గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ , రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నీ బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మండల ఇంచార్జ్ ఆగం రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పుకొడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రతిజ్ఞలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మండల ఇన్చార్జి పుర్మ ఆగం రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, అల్వాల ఎల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజు, కోడువటూరు దేవస్థానం డైరెక్టర్ కాశిరెడ్డి శ్రీనివాస్, జంగిటి విద్యానాథ్, ఇజ్జగిరి రాములు,ఎండి ఇస్మాయిల్, సానిక రాజయ్య, పిల్లి సువర్ణ, మ్యాకల రమేష్,బోడిగం లింగారెడ్డి, కంసాని బుచ్చిరెడ్డి, దొమ్మడ మల్లేశం, దొమ్మట చందు, గోలకొండ నాగరాజు, దొమ్మట శ్రీను, బాదం శ్రీకాంత్,గోలకొండ రాజయ్యా,దొమ్మట నరసయ్య, కుడుదుల విజయ్, అబ్బసాని లక్ష్మణ్, కొమ్ము సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం జన చైతన్య పాదయాత్ర...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన బాధ్యత అని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు.జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం రామచంద్రపురం , ఇటుకలపల్లి, నక్కవానిగూడెం నారాయణపురం గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ , రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నీ బచ్చన్నపేట





కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మండల ఇంచార్జ్ ఆగం రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పుకొడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రతిజ్ఞలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజ్, జిల్లా నాయకులు జిల్లా సందీప్, జంగిటి విద్యనాథ్, మాస పేట రవీందర్ రెడ్డి, గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఐలయ్య, రాజు, కోడూరి మహాత్మ చారి,గణపురం నాగేష్, బత్తిని వెంకటేష్, మండల నాయకులు చెరుకూరి శ్రీనివాస్ , ఎండి ఇస్మాయిల్ షరీఫ్,బోయినికొండ స్వామి,దాచేపల్లిరాజయ్య,అంబాలా ఆగయ్య గౌడ్, మేకల ఉపేందర్ రెడ్డి , నీల రమేష్ ,సిరిపటి రామదాస్,చింతల కర్ణాకర్, అఖిల్ మాలతదితరులు పాల్గొన్నారు.

